DATE: 01-05-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 28
పేజీలు - 08
వెల: రూ 5/-

ఆదివారం 01 మే, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



కేటీఆర్ వ్యాఖ్యలతో విమర్శల వెల్లువ
సోషల్ మీడియా వేదికగా వైసీపీ ఎదురుదాడి
5లో




ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టండి
పదిహేను రోజులైనా ఎక్కడా కానరాని సేకరణ
5లో




## సామాన్యులకు అర్థమయ్యేలా
# న్యాయభాష

### ఇంగ్లీష్‌లోనే కోర్టు వ్యవహారాలు సరికాదు

స్థానిక భాషలతోనే కోర్టులపై సామాన్యుల్లో విశ్వాసం

న్యాయసదస్సులో ప్రధాని మోడీ ఉద్ఘాటన

**చట్టాలు అమలయితే కోర్టుల జోక్యం ఉండదన్న జస్టిస్ ఎన్వీ రమణ**




న్యూఢిల్లీ,ఏప్రిల్30 : న్యాయ భాష సామాన్యులకు అర్థమయ్యేలా ఉండాలని ప్రధాని మోదీ అన్నారు. కోర్టుల్లో న్యాయ వ్యవహారాలన్నీ ఇంగ్లిష్‌లోనే జరుగుతున్నాయని, అలాకాకుండా స్థానిక భాషలకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. స్థానిక భాషలతో సామాన్యులకు న్యాయవ్యవస్థలపై విశ్వాసం పెరుగుతుందనన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరుగుతున్న సీజేలు, సీఎంల సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, రాష్ట్రాల ముఖ్యమంత్రుల సంయుక్త సదస్సు కొనసాగుతోంది. - మిగతా 2లో

## తెలంగాణ సీఎస్‌పై జస్టిస్ రమణ ఆగ్రహం

కోర్టుల్లో సమస్యల పరిష్కారంలో విఫలంపై మండిపాటు

అంశాలను పరిశీలించి చర్యతీసుకుంటామన్న మంత్రి ఇంద్రకరణ్

న్యూఢిల్లీ,ఏప్రిల్30: ఢిల్లీలో ముఖ్యమంత్రులు, హైకోర్టు సీజేల సంయుక్త సదస్సు సందర్భంగా తెలంగాణ చీఫ్ సెక్రటరీపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వీ రమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలోని న్యాయవ్యవస్థ సమస్యల పరిష్కారంపై సీఎం, హైకోర్టు సీజే పలు నిర్ణయాలు తీసుకున్న ప్పటికీ వాటిని అమలు చేయకుండా పెండింగ్‌లో ఉంచడంపై సీరియస్ అయ్యారు. తమ వ్యక్తిగత పనుల కోసం అడగడం లేదని.. న్యాయవ్యవస్థ - మిగతా 2లో



## జూన్ 1నుంచి బడిబాట

జూన్ 12న పాఠశాలలను పునఃప్రారంభం


వెల్లడించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్30: జూన్ 1 నుంచి 12వ తేదీ వరకు బడిబాట నిర్వహిస్తామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. జూన్ 12న పాఠశాలలను పునఃప్రారంభిస్తామని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. పాఠశాలల బాగుకు సర్పంచ్‌లు చొరవ తీసుకోవాలి. పాఠశాలల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు కలిసి రావాలని - మిగతా 2లో

## కరోనా నష్టాల భారం మరో పదేళ్లు

ఉక్రెయిన్ యుద్ధం కూడా తోడు కావడంతో సమస్య

ఆర్బీఐ నివేదిక అంచనా




న్యూఢిల్లీ,ఏప్రిల్30: కోవిడ్-19 మహమ్మారి వల్ల సంభవించిన నష్టాల నుంచి భారత దేశ ఆర్థిక వ్యవస్థ కోలుకోవాలంటే దాదాపు 10 సంవత్సరాలు పడుతుందని భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) నివేదిక అంచనా వేసింది. ఈ మహమ్మారి వల్ల ఆర్థిక వ్యవస్థపై పడిన ప్రభావాన్ని విశ్లేషిస్తూ ఈ నివేదికను రూపొందించింది. ప్రస్తుతం జరుగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల అంతర్జాతీయ, దేశీయ వృద్ధికి జరుగుతున్న నష్టాలు నిత్యావసరాల ధరల పెరుగుదలలోనూ, - మిగతా 2లో

## అఫ్ఘనిస్తాన్‌లో మరోసారి బాంబు పేలుళ్లు విధ్వంసం

- కాబూల్ ఆత్మహుతి దాడిలో 50మంది మృతి
- చెల్లాచెదురుగా పడ్డ మృతదేహాలు

కాబూల్,ఏప్రిల్30: అఫ్ఘనిస్తాన్‌లో మరోసారి బాంబు పేలుళ్లు విధ్వంసం సృష్టించాయి. రాజధాని కాబుల్‌లోని ఓ మసీదు వద్ద ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ ఘటనలో 50 మందికి పైగా మృతి చెందారు. కాబుల్‌లోని స్థానిక ఖలీఫా సాహిబ్ మసీదు వద్ద శుక్రవారంమధ్యాహ్నం రంజాన్ ప్రార్థనలు ముగించుకుని వెళ్తుండగా.. గుర్తు తెలియని వ్యక్తి తనను తాను పేల్చుకుని ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో ముందుగా 10 మంది గాయపడినట్లు తాలిబన్ ప్రభుత్వ అధికారులు ప్రకటించారు. అయితే సాయంత్రం వరకు మృతుల సంఖ్య - మిగతా 2లో

## బీజేపీని అందరూ కలసికట్టుగా
# ఎదుర్కోవాల్సిందే

అప్పుడే విజయం సాధించడం సాధ్యం

ప్రశాంత్ కిషోర్ అభిప్రాయం



న్యూఢిల్లీ,ఏప్రిల్30: దేశంలో మూడో ఫ్రంటో, నాలుగో ఫ్రంటో ఎన్నికల్లో విజయం సాధించలేదని, బీజేపీని కనుక ఓడించాలనుకుంటే రెండో ఫ్రంట్‌గా ముందుకెళ్లడం తప్ప మరో మార్గం లేదని ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో మమతా బెనర్జీ పార్టీ టీఎంసీ థర్డ్ ఫ్రంట్‌గా అవతరించేందుకు మీరు సాయం చేస్తున్నారా? అన్న ప్రశ్నకు సమాధానంగా ఆయనీ వ్యాఖ్యలు చేశారు. దేశంలో థర్డ్ ఫ్రంట్ ఎన్నికల్లో విజయం సాధిస్తుందని తాను అనుకోవడం లేదని, - మిగతా 2లో

## నకిలీ విత్తన విక్రేతలపై కఠిన చర్యలు

- అవసరమైతే ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ
- దోషులు తప్పించుకోకుండా సత్వర చర్యలకు నిర్ణయం
- రైతులు పత్తి వేసేందుకు ముందుకు రావాలి
- వ్యవసాయ ప్రణాళికలో భాగంగా అధికారులతో సమీక్ష



హైదరాబాద్,ఏప్రిల్30: నకిలీ విత్తనాలను విక్రయించడం ద్వారా రైతులను మోసం చేసే తయారీ దారులపై ఉక్కుపాదం మోపుతామని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మినా, కాలంతీరిన విత్తనాలను అమ్మినా కఠినచర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నకిలీ విత్తనాలతో పట్టుబడ్డ వారు ఎంతటి వారైనా - మిగతా 2లో

## జాతీయ రహదారులను విస్మరించిన
## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

- పాదయాత్ర పేరిట జిల్లాలోని జాతీయ రహదారుల సమస్యలను గాలికి వదిలేసిన ఎంపీ బండి సంజయ్
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్



ఉమ్మడి కరీంనగర్ జిల్లా: రాష్ట్రంలో జాతీయ రహదారుల పలు పనులను కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం సంతోషమే అయినా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జాతీయ రహదారుల పనులను విస్మరించడం బాధాకరం అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. - మిగతా 5లో

## ప్రజానాడి




## ఈసారి అతిభారీ ఎండలు

50 డిగ్రీల సెల్సియస్ దాటే అవకాశాలు

ఐఎండీ తాజా హెచ్చరికలు



న్యూఢిల్లీ,ఏప్రిల్30: తీవ్రమైన వేసవితాపంతో జనాలు అల్లాడిపోతున్న వేళ ఐఎండీ చెమటలు పట్టించే హెచ్చరిక చేసింది. ఈ ఏడాది గరిష్ఠ ఉష్ణోగ్రతలు 50 డిగ్రీల సెల్సియస్ దాటే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుత ఎండల తీవ్రత మే 2 వరకూ ఇదేవిధంగా కొనసాగుతుందని ఐఎండీ పేర్కొంది. సాధారణంగా మే నెలలో ఎండలు అధికంగా ఉంటాయి. కాబట్టి ఈ ఏడాది మే నెలలో పశ్చిమ రాజస్థాన్‌లోని ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రత 50 డిగ్రీ సెల్సియస్ దాటేందుకు అవకాశాలున్నాయని పేర్కొంది. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏప్రిల్‌లో నమోదయిన అత్యధిక ఉష్ణోగ్రతల్లో ఈ ఏడాది ఏప్రిల్ 4వ స్థానంలో నిలిచిందని భారత వాతావరణ విభాగం డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం మహాపాత్ర చెప్పారు. పశ్చిమ- మధ్య భారతం, - మిగతా 2లో

# సామాన్యులకు అర్థమయ్యేలా న్యాయభాష




మొదటిపేజీ తరువాయి..

శనివారం ఉదయం విజ్ఞాన్ భవన్‌లో మొదలైన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్ రిజ్జు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. ప్రధాన సమస్యల పరిష్కారంలో న్యాయవ్యవస్థ పాత్ర కీలకమైనదని చెప్పారు. న్యాయవ్యవస్థ బలోపేతానికి మరిన్ని చర్యలు తీసుకుంటు న్నామన్నారు. సామాన్యులకు చట్టంలోని చిక్కులు కూడా తీవ్రమైన అంశమని చెప్పారు. సుప్రీంకోర్టుతో పాటు హైకోర్టు, జిల్లా కోర్టులు బలోపేతమవ్వాలని ప్రధాని సూచించారు. న్యాయవ్యవస్థలో ఖాళీలను భర్తీ చేస్తున్నామని వెల్లడించారు. అత్యాధునిక సాంకేతికత సాయంతో మరిన్ని సంస్కరణలు రావాలన్నారు. డిజిటల్ ప్రపంచంలో సాంకేతికత ప్రధాన వనరుగా మారిపోయిందని చెప్పారు. సీఎంలు, హైకోర్టు సీజేలు డిజిటల్ ఇండియా ప్రగతిలో కలిసిరావాలని కోరారు. దేశంలో డిజిటల్ లావాదేవీలు అసంభవమని చెప్పారు. కానీ నేడు దేశంలోని మారుమూల ప్రాంతాల్లో కూడా డిజిటల్ లావాదేవీలు నడుస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధిక డిజిటల్ లావాదేవీలు భారత్‌లోనే జరుగుతున్నాయన్నారు. న్యాయ వ్యవస్థ మౌలిక సదుపాయాలను కూడా డిజిటలైజ్ చేయాలని పేర్కొన్నారు. దేశంలో అసంబద్ధంగా మారిన సుమారు 1800 చట్టాలను గుర్తించామని, వాటిలో 1450 చట్టాలను రద్దుచేశామన్నారు. కానీ రాష్ట్రాలు మాత్రం 75 చట్టాలను మాత్రమే రద్దు చేశాయని వెల్లడించారు. అనవసరమైన చట్టాలను రద్దు చేయడంలో రాష్ట్రాలు కూడా కీలకంగా ఉండాలన్నారు. ఆరేండ్ల తర్వాత హైకోర్టు సీజేలు, సీఎంల సంయుక్త సమావేశం జరుగుతున్నది. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాలముఖ్యమంత్రులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు పాల్గొన్నారు. రాష్ట్రం తరపున మంత్రి ఇంగ్రకరణ్ రెడ్డి హాజరయ్యారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హైకోర్టు చీఫ్ జస్టిస్‌లతో ఇవాళ ఢిల్లీలో సంయుక్త సమావేశాన్ని నిర్వహించారు. ఆ కార్యక్రమంలో భారత ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ విధుల నిర్వహణలో లక్ష్మణ రేఖను గుర్తుంచుకుని పనిచేయాలని ఆయన సూచించారు. ఒకవేళ అన్నీ చట్టానికి లోబడే జరిగితే, అప్పుడు పరిపాలనా వ్యవస్థకు న్యాయవ్యవస్థ అడ్డురాదు అని ఎన్వీ రమణ అన్నారు. మున్సిపాల్టీలు, గ్రామ పంచాయితీలు సక్రమంగా డ్యూటీ నిర్వహిస్తే, పోలీసులు సరైన రీతిలో విచారణలు చేపడితే, అక్రమ కస్టడీ మరణాలను నిరోధిస్తే, అప్పుడు ప్రజలు కోర్టులకు వెళ్లాల్సిన అవసరం ఉండదని సీజే రమణ తెలిపారు. కోర్టులు ఇస్తున్న తీర్పును అనేక ఏండ్ల నుంచి ప్రభుత్వాలు అమలు చేయడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి హాని కలిగించే అంశాలపై కోర్టులు ఎన్ని తీర్పులు ఇచ్చినా.. కావాలనే ఆ తీర్పు అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. విధాన నిర్ణయాలు తమ పరిధిలోకి రావని, కానీ ఎవరైనా వ్యక్తి తమ వద్దకు ఫిర్యాదుతో వస్తే, ఆ వ్యక్తిని కోర్టు తిరస్కరించదని ఎన్వీ రమణ తెలిపారు. ప్రజల ఆశయాలను, ఆందోళనలను అర్థం చేసుకుని, వాటినిపై సుదీర్ఘంగా చర్చించిన తర్వాత చట్టాలను చేయాలన్నారు. అధికారుల నిర్లక్ష్యం సహించేది లేదన్నారు. ప్రజా ప్రయోజన వాజ్యాలను.. వ్యక్తిగత వాజ్యాలుగా వాడుతున్నట్లు ఆరోపించారు. రాజకీయ, కార్పొరేట్ ప్రత్యర్థులను టార్గెట్ చేసేందుకు పిల్స్ వేస్తున్నారని రమణ విమర్శించారు.

## తెలంగాణ సీఎస్‌పై జస్టిస్ రమణ ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి..

బలోపేతం కోసమే నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. కోర్టుల్లో దయనీయమైన పరిస్థితులు ఉన్నాయని ఎన్వీ రమణ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కోర్టుల్లో ఒక న్యాయవాది లోపలకు వెళ్లి వెనక్కు వస్తే తప్ప మరొకరు వచ్చే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు. దీనిపై స్పందించిన తెలంగాణ న్యాయశాఖమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఈ అంశాలను తాను పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. దేశ రాజధాని ఢిల్లీలోనివిజ్ఞాన్ భవన్ లో శనివారం జరిగిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, రాష్ట్ర ముఖ్య మంత్రుల సదస్సులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున న్యాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 24 నుంచి 42 కు పెంచేందుకు కృషి చేసిన సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర న్యాయ శాఖకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ తరపున మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర హైకోర్టులో గతంలో 12 మంది న్యాయమూర్తుల ఉండగా కొత్తగా 17 మంది న్యాయమూర్తులను నియమించి సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ కేసుల సత్వర పరిష్కారానికి మార్గం చూపారని కొనియాడారు. ప్రస్తుతం 29 మంది న్యాయ మూర్తులు తెలంగాణ హైకోర్టులో విధులు నిర్వహిస్తున్నారంటే ఆయన ప్రత్యేక కృషి ఫలితమేనని చెప్పారు.రాష్ట్ర న్యాయ వ్యవస్థను మరింతగా బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. కోర్టు భవనాల నిర్మాణం, న్యాయ వ్యవస్థలో పెరుగుతున్న సాంకేతికతను వినియోగించుకునే దిశగా అప్ డేట్ కావడం, తదితర మౌలిక వసతులను మెరుగుపరచడం, తగినంతగా న్యాయమూర్తులు, అధికారులు, సిబ్బంది నియామకం, ప్రజలకు సత్వర న్యాయం అందించేం దుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. హైకోర్టు ప్రతిపాదనల మేరకు తక్షణమే నిధులు సమకూరుస్తున్నామని చెప్పారు.అంతర్జాతీయ ప్రమాణాలతో హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ ఏర్పాటు చేయడానికి సీజేఐ ఎన్వీ రమణ క్రియశీల చొరవ తీసుకున్నారన్నారు. హైదరాబాద్ లో ఐఏఎంసీ నెలకొల్పేందుకు అవసరమైన మౌలిక వసతులు, స్థలం, నిధులను తెలంగాణ ప్రభుత్వం కేటాయించిందని వెల్లడించారు. ఐఏఎంసీ ఏర్పాటుతో ప్రముఖ సంస్థల్లోని వివాదాలు సత్వరమే రాజీ మార్గం ద్వారా పరిష్కరించడానికి అస్కారం ఏర్పడిందని చెప్పారు.న్యాయ వ్యవస్థలో మౌలిక వసతులను పెంపొందించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## జూన్ 1నుంచి బడిబాట

మొదటిపేజీ తరువాయి..

కోరారు. ఆట స్థలాలున్న పాఠశాలలకు క్రీడాసామాగ్రి ఇస్తామని పేర్కొన్నారు. ఐటీ, డిజిటల్ అంశాలపై మంత్రి కేటీఆర్ చేసిన సూచనలను పరిశీలిస్తామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మన ఊరు–మన బడి అమలు తీరుపై మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయింది. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో విద్యా శాఖ మంత్రి



సబితా ఇంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల, డిజిటల్ విద్య, ఇంగ్లిష్ మీడియంలో బోధన, సంబంధిత అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశం ముగిసిన అనంతరం మంత్రి సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. మన ఊరు– మన బడి పురోగతిపై సమావేశంలో చర్చించామన్నారు. మొదటి దశలో 50 శాతం పాఠశాలలకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ పాఠశాలల్లో జూన్ 12వ తేదీ నాటికి పనులు పూర్తి చేయాలని, ఆ బాధ్యతలను కలెక్టర్లు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఏడాది నుంచే 8వ తరగతి వరకు ఇంగ్లిష్ మీడియంలో బోధన చేపడుతామన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చినట్లు మంత్రి స్పష్టం చేశారు. ఇంగ్లీష్ మీడియం బోధన అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.

## కరోనా నష్టాల భారం మరో పదేళ్లు


మొదటిపేజీ తరువాయి..

నష్టాలు నిత్యావసరాల ధరల పెరుగుదలలోనూ, అంతర్జాతీయ సరఫరాల వ్యవస్థలో అంతరాయాల ద్వారానూ స్పష్టంగా కనిపిస్తున్నాయని వెల్లడించింది. ఈ మహమ్మారి ముఖ్యమైన మార్పునకు గుర్తుగా నిలిచిపోతుందని తెలిపింది. దీనివల్ల జరుగుతున్న వ్యవస్థా నిర్మాణపరమైన మార్పులు మీడియం టెర్మ్‌లో వృద్ధి మార్గాన్ని మార్చే అవకాశం ఉందని పేర్కొంది. నివేదికను ఆర్బీఐలోని ఆర్థిక, విధాన పరిశోధన శాఖ (డీఈపీఆర్) రూపొందించింది. కోవిడ్–19 మహమ్మారి సమయంలో భారత దేశ ఆర్థిక వ్యవస్థకు జరిగిన ఆదాయ నష్టం దాదాపు రూ.52 లక్షల కోట్లు అని అంచనా వేసింది. 2021–22 ఆర్థిక సంవత్సరానికి రిపోర్ట్ ఆన్ కరెన్సీ అండ్ ÷నాన్స్ (ఆర్‌సీఎఫ్)లో 'మహమ్మారి మచ్చలు' అనే అధ్యాయంలో ఈ మహమ్మారి ప్రభంజనాలు పదే పదే రావడం వల్ల నిలకడగా ఆర్థిక వ్యవస్థ కోలుకోవడానికి ఆటంకాలు ఏర్పడినట్లు తెలిపింది. జీడీపీ (స్థూల దేశీయోత్పత్తి)లో త్రైమాసిక ధోరణులు ఈ మహమ్మారి ఆటుపోట్లకు గురైనట్లు పేర్కొంది. 2020–21 తొలి త్రైమాసికంలో తీవ్రమైన క్షీణత నమోదైన తర్వాత 2021–22 ఏప్రిల్–జూన్ మధ్య కాలంలో రెండో ప్రభంజనం వచ్చే వరకు ఆర్థిక వ్యవస్థ వేగం క్రమంగా పుంజుకుందని తెలిపింది. అదే విధంగా 2022 జనవరిలో మూడో ప్రభంజనం వల్ల ఆర్థిక వ్యవస్థ కోలుకునే ప్రక్రియకు పాక్షికంగా దెబ్బతగిలిందని పేర్కొంది. ఈ నివేదికలోని అంశాలన్నీ పూర్తిగా కంట్రిబ్యూటర్స్‌కు చెందినవేనని, తన అభిప్రాయాలు కాదని ఆర్బీఐ వివరించింది. కోవిడ్ మహమ్మారి రావడానికి పూర్వం ఆర్థిక వ్యవస్థ మందగమనాన్ని ఎదుర్కొనేందుకు చేపట్టిన సంస్కరణల ఫలితాలు, ఈ మహమ్మారి సమయంలో చేపట్టిన అదనపు చర్యల ఫలితాలు నిలకడగా అధిక వృద్ధి బాట పట్టేందుకు దోహదపడతాయని పేర్కొంది.

## అఫ్ఘనిస్తాన్‌లో మరోసారి బాంబు పేలుళ్లు విధ్వంసం

మొదటిపేజీ తరువాయి..

50కి పైగా పెరిగినట్లు వెల్లడించారు. మరో 100 మందికి పైగా గాయపడినట్లు తెలిపారు. ఘటన తర్వాత ఎటు చూసినా చెల్లాచెదురుగా మృతదేహాలే



కన్పిస్తున్నాయని ప్రత్యక్ష సాక్ష్యులు చెప్పారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు. ఈ పేలుడు వెనుక ఐఎస్ఐఎస్ ఉగ్రవాద సంస్థ హస్తం ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.

రంజాన్ నెల ప్రారంభమైన తర్వాత గత కొద్ది రోజులుగా అఫ÷–గాన్‌లో వరుస పేలుళ్లు కలకలం రేపుతున్నాయి. గత 10 రోజుల్లో వివిధ ప్రాంతాల్లో 11 ఉగ్రదాడులు సంభవించాయి. పదుల సంఖ్యలో పౌరులు ప్రాణాలు కోల్పోయారు. గతవారం మజర్ ఈ షెరీఫ్ పట్టణంలోని ఓ మసీదుపై జరిగిన బాంబు దాడిలో 33 మంది మరణించారు.

## నకిలీ విత్తన విక్రేతలపై కఠిన చర్యలు

మొదటిపేజీ తరువాయి..

కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. నకిలీ విత్తనాల కేసులను విచారించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుపై అవకాశా లను పరిశీలిస్తున్నామని అన్నారు. చట్టంలోని లొసుగులతో దోషులు తప్పించుకోకుండా వెంటనే శిక్షలు అమలయితే నకిలీ విత్తన తయారీదారులలో మార్పు వస్తుందన్నారు. ప్రధానంగా పత్తి, మిరప విత్తనాలలో నకిలీ విత్తన సమస్య ఉన్నదని ఆయన అన్నారు.తక్కువ ధరకు విత్తనాలు లభిస్తుండడం మూలంగానే రైతులు నకిలీ విత్తనాల వైపు మొగ్గు చూపుతున్నారని ఆయన అన్నారు. వానాకాలం వ్యవసాయ ప్రణాళిక లో భాగంగా నకిలీ విత్తనాల అమ్మకాలను అరికట్టేందుకు అన్ని జిల్లాల ఎస్పీలు, డీఏఓ, ఏఓలతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ప్రధానంగా సాగులో ఉండే కలుపు సమస్యను ఎదుర్కోవడానికి గడ్డి మందు కొట్టేందుకు అవకాశం ఉండడంతో కలుపుకూళ్లు తగ్గుతున్నాయని రైతులు నకిలీ విత్తనాల వైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు. గడ్డి మందు గ్లైఫో సెట్ అమ్మకాలపై వ్యవసాయ అధికారులు నిఘా పెట్టాలని చెప్పారు. రైతులు తక్కువ ధరకు వస్తున్నాయన్న ఉద్దేశంతో నకిలీ విత్తనాలను కొనవద్దని మంత్రి రైతులను కోరారు. ఈ ఏడాది పత్తి సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని, అంతర్జాతీ యంగా తెలంగాణ పత్తికి డిమాండ్ ఉన్నదని మంత్రి తెలిపారు గత ఏడాది వర్షాలు వెనకాముందు కావడం, అధికవర్షాల మూలంగా పెద్దఎత్తున సాగు చేయలేక పోయారు. తనిఖీలలో నిబంధనల మేరకే టాస్క్ ఫోర్స్ టీం వ్యవహరించాలన్నారు. తనిఖీలలో అత్యుత్సాహం ప్రదర్శించడం, తనిఖీల పేరుతో భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో హోం మంత్రి మహమూద్ అలీ, డీజీపీ మహేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, సీపీలు మహేష్ భగవత్, స్టీఫెన్ రవీంద్ర, ఐజీ నాగిరెడ్డి, ఐజీ డీఎస్ చౌహాన్, అడిషనల్ డీజీ ఇంటలిజెన్స్ అనిల్ కుమార్, ఐజీపీ ఇంటలిజెన్స్ రాజేష్, వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ హన్మంతు, రంగారెడ్డి కలెక్టర్ అమేయ్ కుమార్, సీడ్స్ ఎండీ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## ఈసారి అతిభారీ ఎండలు

మొదటిపేజీ తరువాయి..

వాయువ్య ప్రాంతాల్లో సాధారణ స్థాయి కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదుతాయని మహాపాత్ర హెచ్చరించారు. ఈశాన్య భారతంలోనూ ఇవే పరిస్థితులు కనిపిస్తాయని చెప్పారు. కాగా గత 122 ఏళ్లలో వాయువ్య, మధ్య భారతంలో ఏప్రిల్ నెల సగటు ఉష్ణోగ్రతలు 35.90 డిగ్రీ సెల్సియస్, 37.78 డిగ్రీ సెల్సియస్ చొప్పున ఉన్నాయని గుర్తుచేశారు. కాగా దేశంలో అత్యధిక ఉష్ణోగ్రత 1956లో రాజస్థాన్‌లో 52.6 డిగ్రీ సెల్సియస్ నమోదయిన విషయం తెలిసిందే.

## బీజేపీని అందరూ కలసికట్టుగా ఎదుర్కోవాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

బీజేపీని తొలి ఫ్రంట్ అనుకుంటే కనుక అప్పుడు దానిని ఓడించేందుకు రెండో ఫ్రంట్ మాత్రమే ఉండాలని అన్నారు. బీజేపీని ఓడించాలని అనుకునే ఏ పార్టీ అయినా అది రెండో ఫ్రంట్‌గా మాత్రమే ఉండాలని పేర్కొన్నారు.

అలాంటప్పుడు మరి కాంగ్రెస్‌ను రెండో ఫ్రంట్‌గా భావిస్తారా? అన్న ప్రశ్నకు 'కాదని' సమాధానం చెప్పారు. కాంగ్రెస్ దేశంలోని రెండో అతిపెద్ద పార్టీ మాత్రమేనని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో బీజేపీని ఎదుర్కొని కాంగ్రెస్ నిలబడగలదా? అన్న ప్రశ్నకు ప్రశాంత్ కిషోర్ స్పందిస్తూ.. కాంగ్రెస్ పార్టీ బలంగా వేళ్లూనుకు పోయిన పార్టీ అని, ఆ పార్టీకి అవకాశాలు లేవని చెప్పడం తప్పే అవుతుందన్నారు. అయితే, ఆ పార్టీలో కొన్ని మార్పులు అవసరమన్నారు. 2024లో మోదీని మార్చేదెవరో తనకు తెలియదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలను బట్టి లోక్‌సభ ఎన్నికలను అంచనా వేయలేమని ప్రశాంత్ కిషోర్ తేల్చి చెప్పారు.

## కాళేశ్వరంతో మారిన దశ

### సస్యశ్యామలం కానున్న జనగామ ప్రాంతం

జనగామ,ఏప్రిల్30: దేవాదుల కంటే పదింతల పెద్దదైన కాళేశ్వరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడంతో దశ మారిందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్, టీడీపీ అడ్డుకునేందుకు రైతులను రెచ్చగొట్టి హైకోర్టులో, గ్రీన్ ట్రిబ్యూనల్‌లో కేసులు వేయించాయని ఆయన ఎద్దేవా చేశారు.

దుర్భిక్ష ప్రాంతమైన జనగామను సస్యశ్యామలం చేసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు తరలిస్తామని ఆ మేరకు పనులు చేయిస్తున్నారని తెలిపారు. గోదావరిపై మేడిగడ్డ వద్ద నిర్మిస్తున్నప్రాజెక్టు పూర్తయితే 200 టీఎంసీల నీటిని సాగు, తాగునీటికి అందించొచ్చని ఆయన స్పష్టం చేశారు. గోదావరి నదిపై మేడిగడ్డ వద్ద నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయి 200 టీఎంసీల నీటిని వినియోగంలోకి రావడంతో ఉత్తర తెలంగాణలో భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఏడాదిలో రెండు పంటలకు ఢోకా ఉండదని అన్నారు. దేవాదుల కంటే పదింతల పెద్ద ప్రాజెక్టు అయిన కాళేశ్వరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడం అద్భుతమని అన్నారు. టీడీపీ, కాంగ్రెస్ హయాంలో దేవాదులను 16ఏళ్లు నిర్మిస్తే టీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 16నెలల్లో ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ముందుకు పోతుంటే ప్రతిపక్షాలు అడ్డుకునేందుకు రైతులను రెచ్చగొట్టి హైకోర్టులో, గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేశాయని అన్నారు. రాబోయే మరో 20 ఏళ్లు టీఆర్ఎస్ ప్రభుత్వమే రాష్ట్రంలో అధికారంలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని, ఉద్యమ నేత కేసీఆర్ సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలువబోతోందని అన్నారు. రైతును రాజు చేయడమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ఎకరాకు రూ.5 వేలు అందించేందుకు నిర్ణయించారని తెలిపారు.

## కాళేశ్వరంతో నీటిగోస తీరుతోంది

జగిత్యాల,ఏప్రిల్30: తెలంగాణ అంటేనే ఒక గొప్ప చరిత్ర.. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యాక రాష్ట్రానికి మరో చరిత్ర సృష్టించబోతున్నదని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. మన సత్తా ఏమిటో కెసిఆర్ రుజువు చేశారని అన్నారు. రాష్ట్రంలో ఒక అద్భుతం కాళేశ్వరంతో సాక్షాత్కరిం చిందని, ఎండాకాలంలోనూ చెరువుల్లో నీటిని నింపిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. రాష్ట్ర ప్రజలను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలన్న కేసీఆర్ ఆకాంక్షకు ప్రతిరూపంగా ప్రాజెక్టు నిర్మాణం సాగుతోందని అన్నారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుతోనే 70 ఏళ్లు దరిద్రం వదలబోతోందని అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఉత్తర తెలంగాణలో 37 లక్షల ఎకరాలకు సాగునీరు నిరంతరం అందుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కడుతుంటే కాంగ్రెస్ వాళ్లు అప్పులు చేసి కట్టడం కూడా గొప్పేనా అంటూ హేళన చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు నీటిని చూసి కళ్లు కుడుతున్నాయని అన్నారు. భవిష్యత్ తరాలు సీఎం కేసీఆర్‌ను అపర భగీరథుడిగా చెప్పుకుంటాయని అన్నారు. అన్నారం, మేడిగడ్డ, కన్నెపల్లి, సుందిళ్ల ఈ మారుమూల గ్రామాలు నిన్నటి వరకు బాహ్య ప్రపంచానికి తెలియదని, ఈరోజు ఆ పల్లెల గురించి ప్రపంచం చెప్పుకుంటుందంటే ఆ గొప్పతనమంతా కేసీఆర్‌దే అన్నారు. 70 ఏళ్లుగా ఈ ప్రాంతాల మీదుగా గోదావరి జలాలు వృథాగా వెళ్లి సముద్ర గర్భంలో కలుస్తుంటే చూసుకుంటూ కూర్చున్న కాంగ్రెసోళ్లు ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు కడితే.. విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా మత్స్యకారులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతారని, ఇప్పుడు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి ప్రాంతాలు ఎలా ఉన్నాయో అంతకంటే ఎక్కువ రెట్టింపు కాళేశ్వరంతో రూపురేఖలు మారుతాయన్నారు. ప్రాజెక్టులు పూర్తయ్యాక ఎక్కడికక్కడ మత్స్యకారులు చేపలు పట్టుకొని విక్రయించుకునేందుకు ఫిష్ మార్కెట్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే మత్స్యకారులకు ప్రభుత్వం సబ్సిడీ కింద మోటార్ బైక్‌లను కూడా అందజేస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని కుల వృత్తులకూ ఆర్థిక వనరులను సమకూర్చాలన్నదే కేసీఆర్ లక్ష్యమన్నారు. అందులో భాగంగానే రూ. 5 వేల కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారన్నారు. ఎండాకాలంలో గొర్రెలు వాతావరణాన్ని తట్టుకునేలా ఈ దాణా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిస్తోందని అన్నారు.

## దళితులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

**చొప్పదండి ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** మండలంలోని వెదురుగట్ట గ్రామ పరిధిలో ఈరోజు జరిగిన పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా చిలుక రవీందర్ ఎంపీపీ చొప్పదండి ప్రసంగిస్తూ సిఎం కెసిఆర్ దళితులందరు అభివృద్ధికి దూరముగా ఉన్నారని భావించి, దళిత బంధు పథకం ని తీసుకురావడం జరిగిందని, దళితులను ఎలాంటి అణచివేతకు గురి చేయద్దని, వారి అభివృద్ధి లో అందరు పాటు పడాలని



కోరారు. అనంతరం ప్రతజ్ఞ చదివి అందరు సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల సౌజన్య జడ్పీటీసీ చొప్పదండి గారు, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్ధవర్ సుజాత, ఏఎస్ఐ రాజయ్య, రైతు సమన్వయ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, ఏఈఓ సాయి, కార్యదర్శి శ్రీనివాస్, వార్డ్ మెంబెర్ రాజు, అంబేద్కర్ టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, అంబేద్కర్ సంఘము రాకేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష

### 114 మందికి, 78 మంది హాజరు

**భీమదేవరపల్లి ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** జవహర్ నవోదయ ప్రవేశపరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని ములుకనూర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కేంద్రంలో 114 మందికి గాను, 78 మంది హాజరు కాగా, 36 మంది గైర్హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు పరీక్ష ప్రారంభం కావాల్సి ఉండగా, విద్యార్థులు గంట ముందుగానే కేంద్రాలకు చేరుకున్నారు. ములుకనూర్ పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ డి. రమేష్, సీఎల్ఓ దాసరి రవీందర్ ల పర్యవేక్షణలో పకడ్బందీగా నిర్వహించారు.

## పురపాలక సంఘ ఏప్రిల్ మాస సర్వసభ్య సమావేశం

**జగిత్యాల ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక అధ్యక్షురాలు డా.బోగ శ్రావణి ప్రవీణ్ అధ్యక్షతన



ఏప్రిల్-2022 మాసము కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశములో (36) ఎజెండా అంశములను కౌన్సిల్ యందు ప్రవేశ పెట్టగా కమీషనర్ అందుబాటులో లేనందున ఇందులో (12) అత్యవసర అంశములను సభ్యులు ఆమోదము తెలిపినారు. ఇట్టి సమావేశములో ముఖ్యముగా ఔట్ సోర్సింగ్ వర్కర్ల కాలపరిమితి మార్చి 2022తో ముగిసినందున వారిని తిరిగి మరో (3) నెలల వరకు కొనసాగించుటకు కౌన్సిల్ ఆమోదము పొందడము జరిగినది. అదేవిధముగా పట్టణములో పారిశుద్ధ్య పనులు అత్యవసర దృష్ట్యా, పారిశుద్ధ్య పనులు చేయుచున్న ట్రాక్టర్లు, జే.సి.బి. మరియు టా.టా. ఏస్సి ల సర్వీసింగ్, ఆటోల రిపేరింగ్ ల అంశములను కౌన్సిల్ ఆమోదము పొందడము జరిగినది. ఇట్టి సమావేశంలో వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు, కొ-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



జగిత్యాల రూరల్ మండలం హాబ్సిపూర్ గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకి నేల రాలిన వరి పంటను పరిశీలించి, రైతులు ధైర్యం గా ఉండాలని, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని, పంట నష్టాన్ని వ్యవసాయ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. వెంట సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, రైతులు ఉన్నారు.



బీర్పూర్ మండలంలో 100 కోట్లతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోళ్ళ వాగు ప్రాజెక్ట్ అభివృద్ధి పనులను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. పాల్గొన్న బీర్పూర్ మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు



హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పున్నం రవి కుటుంబ సభ్యులను పరామర్శించిన హుస్నాబాద్ నియోజకవర్గ స్థానికులు, వృక్ష ప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి

## ఇందిరా స్లమ్ సమైక్య సర్వసభ్య సమావేశం

**హుస్నాబాద్ ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** శనివారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా హుస్నాబాద్ పురపాలక సంఘం లోని రెడ్డికాలని లోని ఇందిరా స్లమ్ సమాఖ్య సర్వ సభ్య సమావేశానికి మునిసిపల్ చైర్ పర్సన్



ఆకుల రజిత వెంకన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మహిళ సంఘాలు క్రమము తప్పకుండ సమావేశాలు జరుపుకోవాలని అలాగే పొదువులు, అప్పులు నియమిత వాయిదాల్లో చెల్లించి సంఘము మరియు స్లమ్ సమాఖ్య ఆర్థికంగా అభివృద్ధి చెందేటట్లు చూసుకోవాలని తెలిపారు. బ్యాంక్ ఋణాలతో ఏదైనా చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకోవాలని, జ్యూట్ బ్యాగ్స్ తయారీ, కిరాణం, టేలరింగ్ మొదలగు వ్యాపారాలు పెట్టుకోవాలని దీని ద్వారా ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా తయారు కావాలని కోరారు.

ఈ సమాఖ్య లో ఉన్నట్టు వంటి 29 సంఘాల పొదుపు రూ.12,59,915 ఉన్నవి.

సంఘాల పై అప్పు రూ. 24,97,977 ఉన్నవి.

2020-21 సంవత్సరము గాను రూ.9,70,375/- లాభంలో ఉన్నందున పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలియచేశారు. మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ ఐలేని అనిత మాట్లాడుతూ.... ప్రతి మహిళ తమ కుటుంబం నుండి ప్రతి రోజు వెలువడే చెత్త ను తడి పొడి మరియు హానికరమైన చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని తెలిపారు. అలాగే జూన్ 01 వ తేదీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని పట్టణం లో 30 సంవత్సరాలు దాటిన మహిళ లకు వాకింగ్, రన్నింగ్ పోటీలు నిర్వహిస్తున్నందున ఇట్టి కార్యక్రమంలో ప్రతి మహిళ పాల్గొని తమ ఆరోగ్యమును కాపాడుకోవలని తెలియచేశారు. ఇందిరా స్లమ్ సమాఖ్య 2020-21 సంవత్సరపు ఆడిట్ నివేదిక పై చర్చించి తీర్మానం చేసుకోవటం జరిగినది. అలాగే సమాఖ్య పాలక వర్గ మార్పిడి చేయటము జరిగినది. మరియు ఇందిరా స్లమ్ సమాఖ్య కు ఎన్నిక కాబడిన కొత్త పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో మెప్మా టౌన్ మిషన్ కోర్డినేటర్ ముత్యాల రాజు, నూతన అధ్యక్షురాలు పూదరి విజయ లక్ష్మి, కార్యదర్శి శ్రీరామోజి అర్చన, కోశాధికారి ఐలేని అనిత, ఆర్.పి. చల్లూరి రజిత, పద్మ, రజిత మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య భవనంలో మెగా ఉచిత కంటి పరీక్ష శిబిరం

**జనగామ ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ జనగామ డైమండ్స్ ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి పరీక్ష శిబిరం శరత్ మాక్స్ కేర్ హాస్పిటల్ వరంగల్ వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దాదాపు 210 మంది ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వ హించారు. అందులో కంటి శస్త్రకు 68 మందికి చికిత్స అవసరం ఏర్పడగా మిగితావారికి సలహాలు ఇచ్చారు.



## నాగరాజు మృతి : మణుగూరు ఏరియా కాంట్రాక్టు కార్మిక ఉద్యమానికి తీరని లోటు

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** నాగరాజు మృతి మణుగూరు ఏరియా కాంట్రాక్టు కార్మిక ఉద్యమానికి తీరని లోటని ఐ.ఎఫ్.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం రాజుపేట గ్రామంలో వారి స్వగృహంలో ఆయన భౌతిక



కాయాన్ని సందర్శించి, అరుణ పతాకం కప్పి, వారి మృతికి సంతాపం ప్రకటించి, జోహార్లు అర్పించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2010 సంవత్సరంలో మణుగూరులో గ్లోబల్ కోల్ వాషర్ ప్లాంటు ప్రారంభమైనప్పుడు ఐ.ఎఫ్.టి.యు యూనియన్ తరపున గ్లోబల్ కోల్ వాషర్ ప్లాంట్లో సెక్యూరిటీ గార్డుగా విధుల్లో చేరాడని అన్నారు. అనారోగ్యంతో శుక్రవారం ఖమ్మం హాస్పిటల్లో మరణించారని అన్నారు. అతి చిన్న వయసులో మరణించడం బాధాకరం అన్నారు. అతను విధుల్లో చేరినప్పటి నుండి కంపెనీలో తన విధులు నిర్వహిస్తూనే, కార్మికుల సమస్యలపై, ప్రజా సమస్యలపై యూనియన్ నిర్వహించే అన్ని ఆందోళనా కార్యక్రమాల్లో పాల్గొనేవాడని అన్నారు. అతని మరణం మణుగూరు ఏరియా కార్మిక ఉద్యమానికి లోటు అన్నారు.


అతని మరణంతో వారి కుటుంబం రోడ్డున పడిందన్నారు. వారి యొక్క కుటుంబ ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకొని గ్లోబల్ యాజమాన్యం వారు కుటుంబానికి ఆర్థికంగా సహకరించి, కంపెనీలో అతని భార్యకు ఉపాధి కల్పించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్లోబల్ యాజమాన్యాన్ని కోరారు. కార్మికులు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించి ఆ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సింగ రేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు బ్రాంచి కార్యదర్శి ఎండీ. గౌస్, ఉపాధ్యక్షులు సంజీవ రెడ్డి, నాయకులు చారి, సమ్మన్న, జంపన్న, ప్రవీణ్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వివాదస్పద స్థలంపై కోర్టు స్టేటస్ కో ఉత్తర్వులు

### మంత్రి అండతో భూకబ్జాలను ఇకనైన ఆపండి

### టీఆర్ఎస్ నేతలకు మర్రి శశిధర్ రెడ్డి హితవు

**సికింద్రాబాద్ ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** సనత్ నగర్ నియోజకవర్గం ఎస్.ఆర్ నగర్ పరిధిలోని బాపూనగర్ కమ్యూనిటీ హాల్ పక్కనున్న వివాదస్పద స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేయవద్దని, ప్రస్తుతం ఉన్న పరిస్థితే కొనసాగించాలని సివిల్ (లోయర్) కోర్టు స్టేటస్ కో ఉత్తర్వులు జారీ చేసినట్లు మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.... బాపూనగర్లోని సర్వేనెంబర్ 59 లోని దాదాపు 350 గజాల హౌసింగ్ బోర్డుకు చెందిన స్థలాన్ని కొందరు టీఆర్ఎస్ నేతలు మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ అండతో తప్పుడు పత్రాలతో మున్సిపల్ అధికారులకు దరఖాస్తు చేసుకొని, ఎన్.వో.సీ. పొంది దాన్ని ఆక్రమించుకొన్నారని, తర్వాత సేల్ డీడీ ద్వారా మరో నలుగురికి విక్రయించి, అందులో నిర్మాణాలు ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు. ఇటీవల తాము హౌసింగ్ బోర్డు వీసీ, ఎండీ సునీల్ శర్మ ను కలిసి ఈ విషయమై ఫిర్యాదు చేశామని, స్పందించిన ఆయన వివాదస్పద స్థలంపై విచారణ జరుపుతామని హామినిచ్చారని తెలిపారు. బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కూడ జీ హెచ్ ఎమ్ సీ అధికారులకు ఈవిషయమై ఫిర్యాదు చేసి,తమకు న్యాయం చేయమని వేడుకున్నారని తెలిపారు. 1962 లోని రెవెన్యూ రికార్డుల ప్రకారం సదరు స్థలం హౌసింగ్ బోర్డుకు చెందినట్లుగా ఇటీవల ఆర్డీవో చేసిన సర్వే రిపోర్టులో తేలిందన్నారు. కొందరు తప్పుడు పత్రాలను అటు కోర్టుకు, ఇటు మున్సిపల్ అధికారులకు సమర్పించి, అక్రమంగా ఎన్.వో.సీ పొందినట్లు కోర్టు గ్రహించి, స్టేటస్ కో ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. అధికార పక్ష



రెవెన్యూ అధికారుల నివేదికను చూపుతున్న మర్రి శశిధర్ రెడ్డి

నాయకులు ఇప్పటికే సనత్నగర్లో చాలా ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకొన్నారని, వాటి వివరాలను పూర్తి ఆధారాలతో త్వరలోనే బయట పెడతానని మర్రి శశిధర్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పటికైన టీఆర్ఎస్ నేతలు అక్రమార్జనకు, భూకబ్జాలకు ఫుల్ స్టాప్ పెట్టి, ప్రజా సమస్యల పరిష్కారానికి దృష్టి పెట్టాలని హితవు పలికారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఆయుబ్ ఖాన్, పి.నరేందర్, గుంటి సత్యనారాయణ, అంబాల ఈశ్వర్ బాబు, వెంకటేశ్ రాజు, పార్శీ పరమేశ్, కృష్ణయాదవ్, రవికాంత్గౌడ్, నర్సింగ్రావు, వంశీ పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులకు

## నిరుద్యోగ భృతిని వెంటనే చెల్లించాలి

**హుస్నాబాద్ ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేవైఎం హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బొప్పిశెట్టి భీమేశ్వర్ ఆధ్వర్యంలో నిరుద్యోగ భృతి 3016 వెంటనే చెల్లించాలని హుస్నాబాద్ ఆర్.ఐ. రాములు కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేవైఎం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, హుస్నాబాద్ పట్టణం ఇంచార్జ్ కర్ణకంటి నరేష్ హాజరై మాట్లాడుతూ.... నీళ్లు నిధులు నియామకాల పేరుతో



అధికారంలోకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లు గడిచినా గాని రాష్ట్ర ప్రజలకు యువకులకు నిరుద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు తప్ప చేసిందేమీ లేదని వారు అన్నారు, రెండవ సారి ఎన్నికల హామీల లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడమే లక్ష్యంగా నిరుద్యోగ యువతి యువకులకు ప్రతి నెల 3016? రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్రంలో ఏ ఒక్క నిరుద్యోగి కూడా నిరుద్యోగ భృతి ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గుత్తికొండ విద్యాసాగర్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి తోట సమ్మయ్య, సీనియర్ నాయకులు జనగామ వేణు గోపాలరావు, బిజెపి పట్టణ కార్యదర్శి ఎగ్గుజూ నవీన్, బిజెపి హుస్నాబాద్ మండల కార్యదర్శి మధు, బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షులు కమ్ సాని లక్ష్మణ్, ఇటిక్యాల కుమార స్వామి, బీజేవైఎం పట్టణ కార్యదర్శులు ఎదులాపురం నవీన్, అబ్బిడి లింగారెడ్డి, నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



### బీజేవైఎం ఆధ్వర్యంలో

## నిరుద్యోగ భృతికై డిమాండ్

**భీమదేవరపల్లి ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** భారతీయ జనతాపార్టీ బీజేవైఎం రాష్ట్రశాఖ, జిల్లా శాఖల పిలుపు మేరకు బీజేవైఎం మండల అధ్యక్షులు బొల్లంపల్లి శ్యామ్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు చెల్లించవలసిన నిరుద్యోగ భృతి తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యదర్శి బిక్షపతి, బీజేవైఎం ప్రధాన కార్యదర్శులు రాజేందర్, నితిన్ బీజేవైఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నాను దర్శించుకున్న టి.ఎస్.పి.ఎస్.సి. మెంబర్ కారం రవీందర్ రెడ్డి

**కొండగట్టు/మల్యాల ఏప్రిల్ 30(ప్రజామంటలు):** తెలంగాణా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు శ్రీ కారం రవీందర్ రెడ్డి సకుటుంబ సమేతముగా కొండగట్టు విచ్చేసి ఆంజనేయ స్వామి దర్శనం చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ. సంఘం



జగిత్యాల జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్, రెవెన్యూ సంఘం అధ్యక్షులు యం.డి. వకీల్, టి.ఎన్.జి.ఓ. జిల్లా కార్యదర్శి యం. నాగేందర్ రెడ్డి మరియు మల్యాల తహశీల్దార్ సుజాత, నాయబ్ తహసిల్దార్ అరుణ్ కుమార్ వారికి సాదర స్వాగతం పలికినారు. ఆలయ అధికారులు, అర్చకులు రవీందర్ రెడ్డి దంపతులకు పూర్ణకుంభ స్వాగతం తెలిపి స్వామివారి తీర్థప్రసాదాలతో ఆశీర్వచనం అందజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్, రెవెన్యూ సంఘం జిల్లా కార్యదర్శి క్రిష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుకర్, సల్మాన్ పాల్గొన్నారు.

### కొడిమ్యాలలో ఘనంగా

## శ్రీశ్రీ జయంతి వేడుకలు

**కొడిమ్యాల ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** పతితులారా భ్రష్టులారా బాధ సర్పద్రష్టులరా ఏడవకండేడవకండి...అని పతితుల,భ్రష్టుల పక్షాన తన కవిత్వం ని వినిపించిన విప్లవ



కవి శ్రీశ్రీ అని కడమేడ కళా సాహితీ అధ్యక్షుడు మల్లారపు రాజు అన్నారు. శ్రీశ్రీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు బొమ్మ సురేష్, కార్యదర్శి ఇనుగంటి సత్యానందం, సభ్యులు ఏనుగు ఆదిరెడ్డి, దీకొండ అశోక్, ఎర్రోజు లక్ష్మనాచారి, ప్రభుదాస్, చంద్రమోహన్ రెడ్డి, ఎర్రోజు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జిగా సురేష్

**భీమదేవరపల్లి ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** బీఎస్పీ స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ ఇంఛార్జిగా తనను నియమించినట్లు వేలేరు మండలంలోని షోడషపల్లి గ్రామానికి చెందిన బుట్టి సురేష్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బహుజన్ సమాజ్ పార్టీని మరింత కష్టపడి ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న రోజుల్లో ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ను సీఎం చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన జనగామ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి వెంకటస్వామి, ఘన్ పూర్ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డు రాహుల్ రాయ్, వేలేరు మండల కన్వీనర్ చక్రపాణి, వేలేరు మండల బీఎస్పీ నాయకులకు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.



### బి.సి కులాలకు కూడా

## "అట్రాసిటీ" చట్టం వర్తించాలి

**జగిత్యాల ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** బీసీల్లో కూడా ఏ కులాన్ని అవమానించిన "అట్రాసిటీ" చట్టం వర్తించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఐపిసి చట్టాన్ని సవరణ చేయాలని జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘము డిమాండ్ చేసింది. బి.సి కులాలు కూడా అసమానతలను ఎదుర్కొంటున్నాయి. నేటికి చాలా ప్రాంతాల్లో బి.సి లను కులాల పేరుతో దూషించడం జరుగుతున్నందున బీసీ కులాల వారు ఆత్మగౌరవాన్ని కోల్పోతున్నారు. ఆత్మనూనత భావానికి లోనవుతున్నారని ఎస్.టి, ఎస్.సి లకు అయితే "అట్రాసిటీ" చటం ఉన్నట్లు బి.సి కులాలకు కూడా అట్రాసిటీ చట్టం ఉండేలా కేంద్ర ప్రభుత్వం ఐపిసి చట్టంలో సవరణలు చేసి బి.సి కులాల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని గాజుల నాగరాజ్ కేంద్ర ప్రభుత్వాన్నీ డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గాజుల నాగరాజ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవరామ్, జిల్లా ఉపాధ్యక్షుడు గడప చంద్రశేఖర్, ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షుడు ఓరగంటి పెద్దిరాజ్, కాళ్ల రాజయ్య, బాలే వరుణ్ కుమార్, గలిపెల్లు గంగప్రసాద్ రంగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# అణచివేతకు గురవుతున్న శ్రామికవర్గం

మేడే అనగానే గుర్తుకు వచ్చేది కార్మిక వర్గమే. వారు లేనిదే పరిశ్రమలు లేవు..జీవనం లేదు.. అయినా ఏటా మేడేలు జరుపుకుంటున్నా వారిని ఆదరించే తీరులో మాత్రం కృతజ్ఞత లేదు. వారిని నేటికి బానిసలు గానే చూస్తున్న తీరు దారుణం. ఇకపోతే దేశంలో కార్మికులను అణచివేసే రాక్షస యాజమాన్యాలు ఇంకా ఉండనే ఉన్నాయి. వారికి ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయి. కార్మికసంక్షేమం అన్నది మేడిపండు చందంగా మారుతోంది. కార్మికులు తమ స్వేదాన్ని రక్తంగా చిందించి లాభాలు తెచ్చి పెడుతున్నా, నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదు.ఎన్నో పోరాటాల ద్వారా కార్మిక హక్కులు సాధించుకున్నా.. నేటికీ అవి అమలు కావడం లేదు. కార్మికుల పోరాటాల్లో నుంచి మేడే పుట్టి ఏటా మేడేలు జరుపు కుంటున్నా స్వేదం చిందిస్తున్న కార్మికులను ఇంకా బానిసలుగా చూస్తున్న ఘటనలు కోకొల్లలు. సర్వసంపదలు సృష్టించేది శ్రామిక వర్గం అన్నది గుర్తించడం లేదు. శ్రమజీవులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారు. 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారు. తమ హక్కుల సాధన కోసం వందలాది మంది ప్రాణాలర్పించారు. పని ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదు. తమ డిమాండ్లపై నినదించిన వారిని తక్షణం ఉద్యోగాల నుంచి తొలగస్తున్నారు. విద్యా,ఉద్యోగ సౌకర్యాల కల్పన లేదు. వారికి ఆరోగ్య సమస్యలపై పెద్దగా స్పందించడం లేదు. అలాగే అర్థాంతరంగా కంపెనీలను, సంస్థలను మూసేసి కార్మికలు నోట్లో మట్టి కొడుతున్నారు. నేటికీ ఇంకా ఫ్యూడల్ భావాల నుంచి యాజమాన్యాలు బయటపడడం లేదు. 1886 మే 3వ తేదీన చికాగోలోని హే స్క్వేర్ వద్ద పోలీసు కాల్పుల్లో ఒక వైపు రక్తం చిందుతుంటే మరోవైపు ఆ రక్తంలో తడిచిన ఎర్రబట్టను తమ జెండాగా పైకెత్తి చూపారు. కార్మికవర్గ త్యాగం అంటే అని చాటిచెబుతూ, కార్మిక హక్కులు, పోరాటాలు, త్యాగంతోనే కనీస పనిగంటు, కనీస వేతనాలు సాధించుకున్నారు. అయితే నేటికీ వాటిని అమలు చేయాల్సిన యాజమాన్యాలు ఇంకా తమ బానిస భావన నుంచి బయటపడడం లేదు. కార్మిక వర్గం లేకుంటే తమకు పురోగతి లేదన్న భావనలో లేరు. పారిశ్రామిక విప్లవం ప్రారంభదినాల్లో శ్రామికులు బానిసల వలే పని చేసేవారు. కార్మికులు రోజుకు 16 నుంచి 20 గంటల వరకు పని చేసేవారు. అయితే చైతన్యం పెరగడంతో మెల్లగా 19వ శతాబ్దం ప్రారంభం నుంచి కార్మికులు తిరుగుబాట్లు ప్రారంభించారు. ఆనాడు కార్మికులకు ఎటువంటి భద్రత గాని, సౌకర్యాలు గాని వుండేవి కాదు. ఫ్యాక్టరీల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మృగ్యం. కార్మికులకు యంత్రాల నుండి రక్షణ లేదు. తరచుగా ప్రమాదాలకు గురై మరణించే వారు. కార్మికులు అమానుష శిక్షలకు గురౌతుండేవారు. కార్మికులు తమ పీడనకు వ్యతిరేకంగా యంత్రాలను ధ్వంసం చేసేవారు. ఈ విధ్వంసకాండ బ్రిటన్‌లో ప్రారంభమైంది. యంత్రాలను విచ్ఛిన్నం చేసేవారికి మరణశిక్ష విధిస్తూ బ్రిటన్‌లో చట్టం చేసారు. ఈ దుస్థితి నుంచి బయట పడడానికి పోరాటం సల్పడం ఒక్కటే మార్గమని కార్మికవర్గం అర్థం చేసుకుంది. కార్మిక వర్గం చైతన్యవంతంగా వున్న దేశాల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం ప్రారంభ మైంది. 1806లో అమెరికాలోని ఫిలడెల్ఫియా కార్మికులు సమ్మె చేశారు. ఫిలడెల్ఫియా నగరంలో 'మెకానిక్స్ యూనియన్' పేరుతో కార్మిక సంఘాన్ని స్థాపించారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో కార్మికులు సంఘాలను నిర్మించుకొని పోరాటాలు సాగించారు. ట్రేడ్ యూనియన్ల మహత్తర శక్తిని చూసి పాలకులు హడలెత్తిపోయారు. ట్రేడ్ యూనియన్లు నిర్మించుకోవడం చట్ట విరుద్ధమని పాలకులు యూనియన్లను నిషేధించారు. అయినా ట్రేడ్ యూనియన్ల నిర్మాణం వేగంగా సాగింది. 1848లో కారల్‌మార్క్స్ 'కమ్యూనిస్టు ప్రణాళిక'లో 'ప్రపంచ కార్మికులారా ఏకం కండి' అని



పిలుపునిచ్చారు. 1871లో ఏర్పడిన మొదటి కార్మికవర్గ రాజ్యం ఫ్రాన్స్‌లో కార్మికవర్గ పోరాటాల ఫలితమే ప్యారిస్ కమ్యూన్. 1886 చికాగో కార్మికుల పోరాటం,884 అక్టోబర్‌లో అమెరికా, కెనడాల ఆర్గనైజ్డ్ ట్రేడ్ అండ్ లేబర్ యూనియన్ల నాలుగవ మహాసభ జరిగింది. 1886 మే నుండి 8 గంటల పని చట్టబద్ధమైన పని దినంగా వుంటుందని తీర్మానం చేసింది. మే 1వ తేదీన సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చింది. 'మనిషి జీవితంలో రోజులో 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల దినచర్య' అనే శాస్త్రీయ పద్ధతి కోసం పోరాడాలని నిర్ణయించారు. ఈ పిలుపుకు అశేషమైన స్పందన వచ్చింది. వేలాది మంది కార్మికులు అనేక సంస్థలు '8 గంటల పని దినం' కోసం మే1వ తేదీన సమ్మెలో పాల్గొన్నారు. 1889లో ప్యారిస్‌లో జరిగిన సోషలిస్టు ఇంటర్నేషనల్ మొదటి కాంగ్రెస్ మేడేను అంతర్జాతీయ కార్మికదినంగా అమలు చేయాలని తీర్మానాన్ని రూపొందించింది. అప్పటినుంచి మేడేను అధికారికంగా కార్మికలోకం జరుపు కుంటోంది. ఆతరవాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కార్మికవర్గ కార్యక్రమాలు బాగా పెరిగాయి. మారిన ప్రపంచ పటంలో మారుతున్న కాలంలో ఇంకా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నాయి. కార్మికులను అణచివేసేందుకు యాజమాన్యాలు కొత్తకొత్త పద్ధతులను అనుసరిస్తున్నాయి. యాజమాన్యాలకు వత్తాసు పలికే బూర్జువా విధానాలను ప్రభుత్వాలు విడనాడాలి. అప్పుడే మేడేకు సార్థకత చేకూరుతుంది. పారిశ్రామికీకరణ తరవాత కూడా మార్పులు రావడం లేదు. కార్మాకులకు మక్కులు లేకుండా చేస్తున్న యాజామన్యాలకు అనుగుణంగా చట్టాలు తీసుకుని రావడం దారుణం. ఈ పరిస్థితులనుంచి బయటపడాలి. పక్కాగా శ్రామిక చట్టాలు అమలు చేసి వారికి అండగా నిలవాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# పరపతి

మాధవుడు,అనంతుడు,గోవిందుడు బాల్యమిత్రులు.ఒకే గురుకులంలో
చదువుకున్నారు.పెద్దయ్యాకమాధవుడుపట్టణంలో వ్యాపారం ప్రారంభిస్తే,అనంతుడు,గోవిందుడు వారి వారి గ్రామాల్లో వ్యవసాయం చేసుకుంటూ వచ్చారు.

ఇలా కొంతకాలం గడిచింది. ఒకరోజు పట్టణం నుండిమాధవుడు గ్రామానికి వచ్చి అనంతుడ్ని కలుసుకుని,"వ్యాపారంలో బాగా నష్టపోయాను.కాస్త ఆర్థిక సహాయం చేశావంటే,మళ్ళీ వ్యాపారం మొదలెట్టి,నీ ఋణం త్వరగానే తీర్చేస్తాను"అన్నాడు.

అనంతుడు కాసేపు ఆలోచించి,"నీకు తెలియనిదేముంది? వ్యవసాయంలో మిగిలేదేముంది?



దాచుకునేదేముంది?అతివృష్టి,అనావృష్టిలతో వెతలు పడుతున్నాను."అన్నాడు.

అక్కడినుండిమాధవుడు బయలుదేరి మరొక మిత్రుడుగోవిందుడుండే గ్రామానికి వచ్చాడు.విషయం చెప్పాడు. గోవిందుడు తన దగ్గరవున్న కొంత మొత్తాన్ని మాధవునికిస్తూ,"అవసరం అన్నావు గనక ఇస్తున్నాను. త్వరలో నాకు అవసరం వున్నది. నువ్వన్నమాట ప్రకారం త్వరగా యివ్వాలి."అంటూ గోవిందుడు మాధవుడికి డబ్బిచ్చాడు.

'తప్పకుండా' అని డబ్బు తీసుకుని మాధవుడు వెళ్ళిపోయాడు. తరవాత సంవత్సరం గడిచినా మాధవుడి జాడలేదు. ఒకటికి రెండుసార్లు మాధవుడినికలిసి డబ్బు అడిగాడు ఫలితం లేదు.

కొద్దిరోజుల తరవాత గోవిందుడికి సంతలో అనంతుడు కనిపించాడు. మాధవుడి గురించి చెప్పాడుగోవిందుడు. దానికి అనంతుడు,"నీ కంటే ముందు నా దగ్గరకే వచ్చాడు మాధవుడు.కానీ నాకు అతనిమీద అనుమానం కలిగింది.పట్టణంలో అతనికి దగ్గరబంధువులున్నారు, మిత్రులున్నారుడబ్బుకోసం ఇంతదూరం రానవసరంలేదు. ఇతనిలో నిజాయితీ వుంటే అక్కడే పరపతి వుండేది.అప్పు పుట్టి వుండేది. మాట మీద నిలకడ లేనివాడికి పరపతి వుండదు. అలా ఆలోచించి నేను వెనకడుగు వేశాను."అన్నాడు అనంతుడు.

"బాల్యమిత్రుడుగదా. అని నమ్మాను. అతను ఇలా చేస్తాడనుకోలేదు."అన్నాడుగోవిందుడు. దానికి అనంతుడు,"నీలో మంచితనం వుంది.కానీ లోకజ్ఞానం లేదు. అందువల్ల ఈ ఇబ్బంది వచ్చింది. మాధవుడిలాంటి వారిలో నిజాయితీ వుండదు. అందువల్ల పరపతి పోతుంది. వున్న వూర్లో పరపతిపోయే మన వూరికి అప్పుకు వచ్చాడు. ఇలాంటి వారివల్ల మనుషులు ఇతరులకు సహాయం చేయాలంటే జంకుతారు. నీ అవసరానికి నేను డబ్బిస్తాను. వున్నప్పుడు మళ్ళీ ఇస్తువులే"అన్నాడు అనంతుడు.

దానికి "మాధవుడిని నమ్మని వాడివి నన్ను నమ్ముతున్నావు. చాలా సంతోషం "అన్నాడు గోవిందుడు."నీలో ఇతరులకు సహాయపడాలనే గుణం వుంది. కష్టించే స్వభావం వుంది. అందువల్ల నేను నీకిచ్చే డబ్బు ఖచ్చితంగా తిరిగి వస్తుందనే నమ్మకం ఏర్పడింది."అన్నాడు అనంతుడు.గోవిందుడు డబ్బు తీసుకున్నాడు. అవసరం తీరిన తరవాత తన చేతికి డబ్బురాగానే అనంతునికిచ్చి కృతజ్ఞతలు చెప్పాడు. అయితే అనంతుని మాటలు ఎప్పుడూ గుర్తుంచుకున్నాడు. ఒకసారి తీసుకున్న ధనం తిరిగి ఇవ్వకపోతే పరపతి పోతుంది. తిరిగి ఋణం పొందడం కష్టం అవుతుందని తెలుసుకున్నాడు. నిజాయితీగా వుంటూ తన పరపతిని మరింత పెంచుకున్నాడు.

డా.గంగిశెట్టి శివకుమార్. 9441895343

# మంగళకరమైన మాసం వైశాఖం

సంవత్సరంలో రెండవ మాసమైన వైశాఖానికి ప్రత్యేకత ఉంది. వైశాఖ మాస ప్రాతఃకాల స్నానాచరణ కాక, ఈ మాసంలో ఎన్నో జయంతులు జరపడం సనాతన సాంప్రదాయంగా వస్తున్నది. వైశాఖ శుద్ధ తదియ బలరామ జయంతి, పంచమి శంకర భగవత్పాదుల జయంతి, షష్టి రామానుజాచార్యుల జయంతి, ద్వాదశి పరశురామ జయంతి, చతుర్దశి నరసింహ జయంతి, వైశాఖ పూర్ణిమ బుద్ధ జయంతి, శరభ



జయంతి, కూర్మ జయంతి, వైశాఖ బహుళ విదియ నాడు నారద జయంతిలు జరుపుకోవడం జరుగుతున్నది.

వైశాఖ శుద్ధ పాడ్యమి మొదలుకుని నెల రోజుల పాటు ప్రాత:కాల స్నానం, నెల రోజుల పాటు రావి చెట్టుకు నీరు పోసి ప్రదక్షిణలు ఆచరించడం పరిపాటి. శుక్ల పక్ష తృతీయ అక్ష తదియగా సుపరిచితమైనది. ఆరోజే సింహాచలపతికి చందనో త్సవం నిర్వహిస్తారు. విష్ణుపూజ, త్రిలోచన గౌరీ పూజలు తృతీయ నాడే చేయడాన్ని పురుషార్థ చింతా మణి వివరిసున్నది. అక్ష తృతీయ నాడే నూట తొంభై ఆరు వేల మానవ సంవత్సరాల త్రేతాయుగ ప్రారంభ దినమని అమాదేర్ జ్యోతిష గ్రంథం తెలుపు తున్నది. గంగానది జహ్నుముని చెవినుండి సప్తమి నాడు పుట్టినట్లు చతుర్వర్గ చింతామణి కథనం. శుద్ధ ఏకాదశి మోహిన్యేకాదశిగా, బహుళ ఏకాదశి అపర ఏకాదశి గా చెప్ప బడింది. బహుళ చతుర్దశి శివపూజ, సావిత్రీ వ్రతాచారణ గావిస్తారు. ఈ మాసంలోనే నరసింహ నవరా త్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. అలాగే అక్ష తృతీయ నాడు ఆంధ్ర కర్షకులు తాటి చెట్టును కేతనంపై నిలుపు కుని, ప్రధాన సాధనమైన నాగలిని ఆయుధంగా కలిగినన బలరాముని జయంతి రోజున తమ పొలాలలో, గృహస్థులు తమ ఇళ్ళలోని పెరళ్ళలో కూర పాదులు పాతడాన్ని ఆచరిస్తారు. అవి యథా కాలాన మెలకెత్తి, భరణి, కృతిక కార్తెలలో ఎండలను తట్టుకుంటూ నెమ్మదిగా ఎదుగుతూ ముంగిళ్ళు చల్ల బడడంతో ఏపుగా ఎదిగి ఆకర్షణీయంగా కాస్తాయి.

కార్తీక మాఘమాసాల తర్వాత అంతటి మహత్యాన్ని కలిగి ఉన్న పుణ్యప్రద మాసం వైశాఖం. పూర్ణిమ తిథినాడు విశాఖ నక్షత్రం ఉండడం వల్ల ఈ మాసానికి వైశాఖ మాసం అనే పేరు ఏర్పడింది. ఆధ్యాత్మికత, పవిత్రత, దైవశక్తి ఉన్న నెలల్లో వైశాఖ మాసానికి ప్రత్యేక స్థానం ఉంది. వసంత ఋతువులో రెండవ మాసం వైశాఖ మాసం. 'మాధవ' మాసమని పిలువబడే వైశాఖ మాసం లక్ష్మీ నారాయణుల ఆరాధనకు చాలా ప్రసిద్ధమైనది. శ్రీ కృష్ణుడు అక్షయ తృతీయ ప్రాముఖ్యత గురించి ధర్మరాజుకు జ్ఞానోదయం చేసినట్లు పౌరాణికులు చెపుతారు.

వైశాఖంలో రకరకాల వ్రతాలు ఆచరిస్తారు. వైశాఖ మాసంలో సూర్యుడు మేష సంక్రమణంలో ఉండగా ప్రాత: స్నానం చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయి. వైశాఖ మాసం దాన ధర్మాలకు ఎంతో పుణ్య ప్రదమైన మాసంగా పురాణాలలో చెప్పబడింది. మహా విష్ణువు కు ప్రీతి కరమైన ఈ వైశాఖ మాసంలో తులసి దళాలతో శ్రీ మహావిష్ణువు ను లక్ష్మీ దేవితో కలిపి పూజించిన ముక్తి దాయకం. అలాగే శివునకు ఈ మాసమంతా అభిషేకం చేస్తే అది ఆధ్యాత్మిక ఆది భౌతిక ఆదిదైవిక ఇబ్బందులను తొలగించి మనశ్శాంతినిస్తుంది.

ఈ మాసం లో ఏక భుక్తం, నక్తం ఉత్తమంగా చెప్పబడింది. వైశాఖ మాసం అందరు దేవతలకు పూజనీయమైనది, యజ్ఞ యాగాదులకు, తపస్సులకు, పూజాదికాలకు, దాన ధర్మాలకు అత్యధిక ఫలమిచ్చి శాంతినిచ్చి కోరికలను తీరుస్తుంది. వైశాఖంలో ఉదకుంభ దానము...నీటితో కూడిన పాత్ర లేదా కుండ దానం చేయడం, దాహం తీర్చగల చలివేంద్రములు ఏర్పాటు చేసి మంచినీరు అందించడం పుణ్యప్రదం.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## నకిలీ విత్తనాలను అరికట్టడానికి పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

### వ్యవసాయ మంత్రి వీడియో సమావేశం



జగిత్యాల ఏప్రిల్ 30 (ప్రజా మంటలు) : నకిలీ విత్తనాల పూర్తిగా రూపుమాపడంలో అప్రమత్తంగా ఉంటూ, తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోరారు. ఈ రోజు నిర్వహించిన వేడిఓ సమావేశంలో, హోం మినిస్టర్ మహమూద్ అలీ, డిజీపీ ఎం మహేందర్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సెక్రెటరీ రఘునందన్ రావు, కలసి అన్ని జిల్లాల ఎస్పిలు మరియు పోలీస్ కమిషనర్లతో, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొనారు. ఈసందర్భంగా వ్యవసాయ మంత్రి నిరంజన్ రెడ్డి గారు మాట్లాడుతూ,.రాష్ట్రంలో ఎక్కువగా పత్తి, మిర్చి విత్తనాలు ఎక్కువగా కల్తీ గురవుతున్నామని వీటిపైనే ఎక్కువగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వారి శ్రమ వృధా కావడంతో పాటు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

హోం మినిస్టర్ మహమూద్ అలీ గారు మాట్లాడుతూ, రైతులు మోసపోకుండా మేలు చేకూర్చే దిశలో పోలీసు, వ్యవసాయ శాఖ ఉమ్మడిగా కృషి చేయాలని సూచించారు. రైతును రాజు చేయాలనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను దృష్టిలో ఉంచుకుని, రైతన్నలను మోసం చేసేందుకు ప్రయత్నించే సంస్థలు, వ్యాపారులు, వ్యక్తులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారిని ఆదేశించారు.

డిజిపి మహేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, రాష్ట్రాన్ని కల్తీ విత్తన రహితంగా చూడాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పోలీస్ అధికారులంతా అన్నదాతకు వెన్నుదన్నుగా నిలవాలని డిజిపి మహేందర్ రెడ్డి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, ఎస్. బి. ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## స్వేదం చిందిస్తున్న సింగరేణి కార్మికులు

### బొగ్గు లేకుంటే థర్మల్ విద్యుత్ లేదు

### కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేయాలి

### మేడే స్ఫూర్తితో వారికి అండగా నిలవాలి

కరీంనగర్,ఏప్రిల్30 : మేడే అనగానే తెలంగాణలో సింగరేణి, ఆర్టీసీ కార్మికులే గుర్తుకు వస్తారు. అనేక సంస్థలు ఉన్నా ఈ రెండు సంస్థల్లో కార్మికులకు ఇంకా న్యాయం జగాల్సి ఉంది. ప్రధానంగా సింగరేణి కార్మికుల వల్లనే ఇవాళ బొగ్గు ఉత్పత్తి జరిగి విద్యుత్ రంగానికి కీలక భూమికను నిర్వహి స్తున్నారు. వీరు లేకుంటే థర్మల్ పవర్ లేదన్నది గుర్తించాలి. వృత్తిగతంగా అనేక సమస్యలు ఎదుర్కొం టున్నారు. ఇందులో ఆరోగ్య సమస్య అతి ప్రధానమైనది. బొగ్గుబావుల్లో దిగి తమ ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారి పోరాటం మరువలేనిది. ప్రపంచ కార్మిక దినోత్సవం స్ఫూర్తితో కార్మికులు మరింతగా ఉత్పత్తి క్షేత్రంలో పనిచేసేలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది. సింగరేణి యాజమాన్యం వేతన ఒప్పందాలను, కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మిక హక్కులను కాలరాస్తుందన్న విమర్శలు ఉన్నాయి. అలాంటివి లేకుండా ఆదాయవనరుగా ఉన్న కార్మికులను ఆదుకోవాల్సి ఉంది. కోల్ బెల్ట్‌లో గెలిచిన టిఆర్ఎస్ ఎంపీలు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందు నిలబడాలి. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సి ఉంది. సింగరేణిలో కొత్త బావులు విస్తరస్తామని, ఉపాధి పెంచుతామని, కార్మిక హక్కుల కాపాడుతామని ఇచ్చిన హామీలు అమలు కావాల్సి ఉంది.అలాగే వారసత్వ ఉద్యోగాలు ఇంకా అందని ద్రాక్షగా మిగిలింది. సింగరేణిలో పనిచేసి బయటకు వచ్చిన కార్మికులు మళ్లీ ఏ పనీ చేయలేని స్థాయిలో నిసత్తువ కలిగి ఉంటారు. వారిని ఉత్పాదక శక్తిగా గుర్తించి ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఉదారంగా వ్యవహరించి ఆదుకోవాలి. కొత్త బొగ్గుబావుల విస్తరణతోనే ఉద్యోగాలు సృష్టించ బడతాయి. అప్పుడే సింగరేణి మనుగడ కొనసాగుతుంది. కార్మికుల సంక్షేమంపై సింగరేణి యాజమాన్యం



దృష్టిసారించాలి. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి పెరుగుతుందని గుర్తించాలి. శ్రమదోపిడీకి గురవుతున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి ఆ వ్యవస్థనే రద్దు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు సీఎం కేసీఆర్ ఇప్పుడు వారి సంక్షేమంపై దృష్టి పెట్టాలి. శ్రమదోపిడీకి గురవుతున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులను ఆదుకుని వారికి ఉద్యోగ భరోసా కల్పించాలి.కేంద్ర ప్రభుత్వంతో సమానంగా ఉద్యోగులకు వేతనాలు ఇస్తామని ముఖ్యమంత్రి ఎలాగూ హామీ ఇచ్చారు కనుక కోల్ ఇండియాలో జరిగిన ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయాల్సి ఉంది. లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది. సీఎం కేసీఆర్ సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కార్మికులు కోరుకుంటున్నారు. కోల్ ఇండియా ఒప్పందాలను అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక విధానాలను యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# కేటీఆర్ వ్యాఖ్యలతో విమర్శల వెల్లువ

## సోషల్ మీడియా వేదికగా వైసీపీ ఎదురుదాడి

## తప్పును సరిదిద్దుకున్న మంత్రి కేటీఆర్

## ఎవరినో నొప్పించడానికి కాదంటూ వివరణ



హైదరాబాద్,ఏప్రిల్30: తెలంగాణ మంత్రి కేటీఆర్.. ఏపీలో నెలకొన్న పరిస్థితులపై చేసిన కామెంట్లు పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. దీంతో ఆయన తన వ్యాఖ్యలపై తిరిగి స్పందించారు. తాను క్రెడాయ్ సమావేశంలో చేసిన వ్యాఖ్యలు అనుకోకుండా చేసినవని.. అవి ఆంధ్రప్రదేశ్‌లోని తన స్నేహితులకు తెలియకుండానే కొంత బాధ కలిగించి ఉండొచ్చని పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి 12 గంటల సమయంలో ట్వీట్ చేశారు. 'ఈరోజు ఒక మీటింగ్‌లో అనుకోకుండా చేసిన వ్యాఖ్యలు.. ఏపీలోని నా స్నేహితులకు తెలియకుండానే కొంత బాధ కలిగించి ఉ ఒడవచ్చు. నేను ఏపీ సీఎం జగన్ గారిని సోదర సమానుడిగా భావిస్తున్నా. ఆయన నాయకత్వంలో ఆ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని మనసారా కోరుకుంటున్నా' అని కేటీఆర్ పేర్కొన్నారు. అయితే అప్పటికే జరగాల్సిన నష్టం జరిగింది. దీంతో సోషల్ మీడియా వేదికగా.. కేటీఆర్ వ్యాఖ్యలపై వైసీపీ వార్ ప్రకటించింది. పెద్ద ఎత్తున విమర్శనాస్త్రాలు స్పందించింది. అసలే ఎన్నికల తరుణం సమీపిస్తోంది. భాయీ.. భాయీ అనుకోవాల్సిన సమయంలో ఈ వైరమెందుకని భావించారో ఏమో కానీ కేటీఆర్ రాత్రికి రాత్రే మనసు మార్చుకున్నారు. తనేదో ఆ వ్యాఖ్యలను అన్యాపదేశంగా చేశానని.. వాటి వెనుక దురుద్దేశమేమీ లేదని సంజాయిషీ ఇచ్చుకున్నారు. కొన్ని గంటల్లోనే జగన్‌కు జై కొట్టారు. కానీ చేతులు కాలాక.. ఆకులు పట్టుకుంటే ఏం ప్రయోజనం. చేసిన వ్యాఖ్యలేమో క్రెడాయ్ సమావేశంలో.. ఇలాంటి చోట అలాంటి వ్యాఖ్యలు చేస్తే ఏపీకి వచ్చే పెట్టుబడులు సైతం వెనుతిరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.ఏపీలో పరిస్థితులపై తెలంగాణ మంత్రి కేటీఆర్ చేసిన కామెంట్లు కాకరేపాయి. అయితే, ఎవరినో కించపరచాలనో, బాధపెట్టాలనో తాను ఆ వ్యాఖ్యలు చేయలేదని, అన్యాపదేశంగానే అవి తన నోటి వెంట వచ్చాయని అన్నారు. ఏపీ సీఎం జగన్‌ను తన సోదరుడిగా భావిస్తానని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందాలని మనసారా కోరుకుం టున్నట్టు కేటీఆర్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపై జగన్ మంత్రివర్గంలోని మంత్రులు కూడా తీవ్రంగా స్పందించిన సంగతి తెలిసిందే. మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కేటీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. దేశంలో అనేక మంది ముఖ్యమంత్రులు ఏపీకి వచ్చి అభినందిస్తున్నారు.. కానీ, కేటీఆర్ ఎవరి మెహర్బానీ కోసమే ఈ వ్యాఖ్యలు చేశారని కౌంటర్ ఇచ్చారు.. కేటీఆర్ ఆ రకంగా మాట్లాడ కూడదన్న ఆయన.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామన్నారు?ఇచ్చారా? నాలుగు చినుకులు పడగానే హైదరాబాద్ అంతా మునిగిపోతుంది..డ్రగ్స్ కేసులు ఏ రకంగా హైదరాబాద్‌లో ఉన్నాయో అందరికీ తెలుసు.. ఇలాంటివి చెబితే చాలా ఉ ఒటాయన్నారు కారుమూరి నాగేశ్వరరావు. మరో మంత్రి రోజా కూడా స్పందించిన సంగతి తెలిసిందే. ఏపీ గురించి కేటీఆర్ మాట్లాడలేదు అనుకుంటున్నా.. పొరుగు రాష్ట్రం అన్నారు.. ఆంధ్రప్రదేశ్ కాదు అనుకుంటానన్నారు.

## జాతీయ రహదారులను విస్మరించిన

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

మొదటిపేజీ తరువాయి..

కరీంనగర్ ఎం.పీ. బండి సంజయ్ పాదయాత్ర పేరిట జిల్లాలోని సమస్యలను గాలికి వదిలేశారని, ఒక రోజు పాదయాత్ర ఆపి కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి జిల్లాలోని జాతీయ రహదారుల విషయం గుర్తు చేస్తే లాభం ఉండేదని, కానీ బండి సంజయ్ పట్టించుకోలేదని ఆయన పేర్కొన్నారు.

కరీంనగర్ ఎంపీ గా ఉన్నప్పుడు తాను నాలుగు జాతీయ రహదారుల కోసం ప్రయత్నాలు చేసినట్లు వినోద్ కుమార్ తెలిపారు. అప్పుడు ఈ పనుల కోసం సూత్రప్రాయంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అంగీకరించినట్లు వినోద్ కుమార్ గుర్తు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జాతీయ రహదారుల పనుల పర్యవేక్షణ కోసం 2016 జూన్ 24 న సూపరింటెండెంట్ ఇంజనీర్ ( ఎస్.ఈ. ) కార్యాలయాన్ని తాను ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్ లో ప్రారంభించినట్లు వినోద్ కుమార్ గుర్తు చేశారు. అయితే పనులు లేక ఆ కార్యాలయం మూత పడిందని, ఉత్తర తెలంగాణలోనే జాతీయ రహదారుల హబ్ గా కరీంనగర్ జిల్లాను తీర్చిదిద్దేందుకు ఎస్.ఈ. కార్యాలయాన్ని కరీంనగర్ లో ప్రారంభించినట్లు వినోద్ కుమార్ తెలిపారు.

ఎం.పీ. బండి సంజయ్ ఢిల్లీకి వెళ్లి జిల్లాలో మూడు జాతీయ రహదారుల పనుల ప్రారంభానికి కృషి చేయాలని, నిధులను తీసుకుని రావాలని వినోద్ కుమార్ సూచించారు. అయితే నాలుగు జాతీయ రహదారుల పనుల్లో నిన్న మెదక్, సిద్దిపేట, ఎల్కతుర్తి పనులను మాత్రం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపన చేశారని, మిగిలిన మూడు జాతీయ రహదారుల విషయం మరిచిపోయారని ఆయన అన్నారు. 1) కరీంనగర్ - సిరిసిల్ల - కామారెడ్డి %--% పిట్లం, 2) కరీంనగర్ - వీణవంక - జమ్మికుంట - టేకుమట్ల - భూపాలపల్లి
3) సిద్దిపేట - సిరిసిల్ల - వేములవాడ - కథలాపూర్ - కోరుట్ల జాతీయ రహదారుల పనులను తక్షణమే చేపట్టాలను వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టండి

## పదిహేను రోజులైనా ఎక్కడా కానరాని సేకరణ

## రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సాగండి

## సిఎం కేసీఆర్‌కు లేఖ రాసిన బండి సంజయ్



హైదరాబాద్,ఏప్రిల్30: తెలంగాణలో వడ్ల కొనుగోలు, కాంటాలను వెంటనే ప్రారంభించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుకి బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ బహిరంగలేఖ రాశారు. బీజేపీ తెలంగాణ శాఖ చేసిన అనేక ఉద్యమాలకు తలవొగ్గే మీరు వడ్లు కొనడానికి ముందుకు వచ్చారు. అందులో భాగంగానే రాష్ట్రంలో ప్రతీ వడ్ల గింజ కొంటామని ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశం అనంతరం మీరు ఆర్భాటంగా ప్రకటించి 15 రోజులు కావస్తోంది. క్షేత్రస్థాయిలో పరిస్థితులను గమనిస్తే మీ ప్రకటన కేవలం ఉత్తర కుమారుని ప్రగల్భాలేనని స్పష్టం అవుతోంది. ఇప్పటికైనా మీరు కళ్లకు కట్టుకున్న గంతలు తీసేసి క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషిచేయాలని బీజేపీ తెలంగాణ శాఖ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని లేఖలో పేర్కొన్నారు. ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటిస్తున్న నాకు అనేక మంది రైతులు వచ్చి కొనుగోళ్ళ కేంద్రాలు ప్రారంభించలేదని, దీనివల్ల వారు పడుతున్న ఇబ్బందులను నా దృష్టికి తీసుకొని వచ్చారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గద్వాల్ లో 71 కొనుగోళ్ల కేంద్రాలు ప్రారంభించాల్సి వుండగా కేవలం రెండు కేంద్రాలు మాత్రమే ప్రారంభించారు. అదేవిధంగా వనపర్తిలో 225 కేంద్రాలకు 19 కేంద్రాలు, నారాయణపేట్‌లో 91 కేంద్రాలకు 70 కేంద్రాలు మాత్రమే ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన కాంటా పెడుతున్నది మాత్రం నామామాత్రం. రాష్ట్రవ్యాప్తంగా 7 వేల కేంద్రాలు ప్రారంభించాల్సి వుండగా కేవలం 2,500 కేంద్రాలు మాత్రమే ప్రారంభించారు. రాష్ట్రప్రభుత్వం 60 లక్షల టన్నులు ధాన్యం కొనాల్సి వుండగా కేవలం 2 లక్షల టన్నులు మాత్రమే ఇప్పటివరకు కొన్నది. దీన్ని బట్టే రాష్ట్రప్రభుత్వానికి రైతుల సంక్షేమం పట్ల ఎంత శ్రద్ధ, చిత్తశుద్ధి ఉ న్నదో స్పష్టం అవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించటమే కాకుండా ప్రతీ ఒక్క కొనుగోలు కేంద్రాల్లో కాంటా ఏర్పాటుచేసి ప్రతీ ఒక్క గింజ కొనుగోలు చేయాలని బిజెపి రాష్ట్రశాఖ తరుపున డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కాంటాలు ఏర్పాటు చేయకపోతే రైతాంగం తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది. రైతులు వడ్లను తీసుకొని కొనుగోలు కేంద్రాలకు వస్తున్న వాటిని కొనుగోలు చేయకపోవడంవల్ల వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను, కాంటాలను ఏర్పాటుచేసి రైతులను ఆదుకోవాలని రైతులకు అవసరమైనంత గోనుసంచులను సేకరించాలని, రైతుల నుంచి సేకరించిన వడ్లకు వెంటనే చెల్లింపులు చేయాలని, అకాల వర్షానికి తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనాలని బిజెపి తెలంగాణ శాఖ తరుపున డిమాండ్ చేస్తున్నాం. ధాన్యం కొనుగోలుకయ్యే ప్రతి పైసా ఖర్చును కేందప్రభుత్వమే చెల్లిస్తున్నందున రాష్ట్రప్రభుత్వం ఎటువంటి అలసత్వాన్ని చూపించకుండా ధాన్యం కొనుగోలుకు యుద్ధప్రాతిదికన చర్యలు చేపట్టాలి. రాష్ట్రప్రభుత్వం సేకరించిన వడ్లను బియ్యంగా మార్చి కేందప్రభుత్వానికి ఇస్తే పూర్తిగా తీసుకోవడానికి కేందప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాష్ట్రప్రభుత్వం వెంటనే ఆలస్యం చేయకుండా కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొస్తున్న ప్రతీ ఒక్క వడ్ల గింజను కొనుగోలు చేయాలని రైతులపక్షాన విజ్ఞప్తి చేస్తున్నట్లు బండి తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ప్రతీ గింజ కొనేవరకు, వారికి చెల్లించాల్సిన సొమ్ములను చెల్లించే వరకు రైతులు పక్షాన బీజేపీ శాఖ తెలంగాణ శాఖ పోరాడుతుందన్నారు.

# బండి సంజయ్‌ది పాదయాత్ర కాదు

**పాపాలను కడుక్కునే యాత్ర**
**మేం తల్చుకుంటే కిషన్‌రెడ్డి కూడా తిరగలేడు**
**మీడియా సమావేశంలో బాల్క సుమన్ హెచ్చరిక**

హైదరాబాద్,ఏప్రిల్30: బండి సంజయ్‌ది పాదయాత్ర కాదు.. పాపాలను కడుక్కునే యాత్ర అని తెలంగాణ బీజేపీ నేతలపై ప్రభుత్వ విప్ బాల్క సుమన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. టీఆర్ఎస్ఎల్పీలో ఎమ్మెల్యే నోముల భగత్‌తో కలిసి బాల్క సుమన్ మీడియాతో మాట్లాడారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రసంగాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. అడ్డుకోవడమే మీ పని అయితే కిషన్ రెడ్డి తెలంగాణలో తిరగలేడు. బండి సంజయ్ పాదయాత్ర చేయలేడని హెచ్చరించారు. బీజేపీ నేతలది ఓర్వలేని తనమని మండిపడ్డారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు తగ్గాయని తెలిపారు. అన్ని రంగాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. మోదీ అసమర్థత వల్ల దేశంలో కరెంట్ కోతలు ఏర్పడ్డాయన్నారు. గ్గారెడ్డి తనపై వ్యక్తిగత విమర్శలు చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని బాల్క సుమన్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో జగ్గారెడ్డి ఎక్కడున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ద్రోహులకు జగ్గారెడ్డి కొమ్ము కాశారని ధ్వజమెత్తారు. ఉద్యమపార్టీకి ద్రోహం చేసిన చరిత్ర జగ్గారెడ్డిది అని సుమన్ నిప్పులు చెరిగారు. జగ్గారెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని సూచించారు. యూకు వచ్చే ముందు తెలంగాణ ప్రజలకు రాహుల్ క్షమాపణలు చెప్పాలని సుమన్ డిమాండ్ చేశారు.
రాజకీయ పబ్బం గడుపుకునేందుకు రాహుల్ పర్యటన అని పేర్కొన్నారు. తెలంగాణకు రాహుల్ గాంధీ వచ్చి చేసేదేమీ లేదని చెప్పారు. సొంత రాష్ట్రంలో రాహుల్ తన పార్టీని గెలిపించుకోలేదని సుమన్ ధ్వజమెత్తారు.

# బొత్స ఎక్కడ జనరేటర్ పెట్టారో చెప్పాలి

**కేటీఆర్ వ్యాఖ్యలపై ఎందుకీ ఉలికిపాటు**
**మండిపడ్డ మంత్రి తలసాని, ఎమ్మెల్యే దానం**

హైదరాబాద్,ఏప్రిల్30: కేటీఆర్ వ్యాఖ్యలకు అనవసరంగా వైసీపీ నేతలు ఉలిక్కి పడుతున్నారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బొత్స హైదరాబాద్ వస్తే ఎప్పుడు జనరేటర్ వినియోగించారో చెప్పాలన్నారు. ఏపీ నేతలు ప్రతిపక్ష నాయకుల్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఏపీ వైసీపీ నేతలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఏపీ నేతలు కావాలనే ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలోని కాకుండా ప్రపంచ దేశాలు హైదరాబాద్‌లో ఇన్వెస్ట్ పెడుతున్నాయని తెలిపారు. ఏపీని తమ కంటే అభివృద్ధి చేస్తే సంతోషమన్నారు. బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు అర్థ రహితమని తెలిపారు. ఏపీలో పవర్ కట్‌పై వాళ్ళే బహిరంగంగా ప్రకటించుకున్నారని అన్నారు. వైసీపీ నేతల మాటలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వైసీపీ నేతలు పద్ధతి తప్పి మాట్లాడటం సరికాదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎక్కడ కూడా కనురెప్ప పాటు కరెంట్ పోవడం లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు.నేను హైదరాబాద్ ఎమ్మెల్యేగా ఉన్నాను... హైదరాబాద్‌లో జెనరేటర్ పెట్టుకునే పరిస్థితి లేదని తెలిపారు. ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ కొడుకు పెళ్లిలో జెనరేటర్ వాడినట్టు ఉన్నారన్నారు. హైదరాబాద్‌లో తాగు నీరు, కరెంట్ సమస్య ఎక్కడా లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున ఇన్వెస్ట్‌మెంట్ పెడుతున్నారు అంటే కారణం మంత్రి కేటీఆర్ అని అన్నారు. ఇక్కడ వాతావరణం చూసి మిగతా ప్రాంతాలలో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగులు హైదరాబాద్‌కు వస్తున్నారని దానం నాగేందర్ తెలిపారు.

# తలసేమియాకు ఆరోగ్యశ్రీలో చికిత్సలు

**అవసరమైన బ్లడ్ బ్యాంకుల ఏర్పాటు**
**వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు**

హైదరాబాద్,ఏప్రిల్30: తలసేమియా వ్యాధి బారిన పడిన పిల్లలకు ఆరోగ్యశ్రీలో చికిత్స అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉస్మానియా, నీలోఫర్, గాంధీ ఆసుపత్రుల్లో తలసేమియా రోగులకు చికిత్స అందిస్తోంది. బాధిత పిల్లలను చూస్తుంటే కలుగుతుందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన విధంగా బ్లడ్ బ్యాంకులు ఏర్పాటు చేయాల్సి ఉ ఒదన్నారు. ఈ క్రమంలోనే ఆరోగ్య శ్రీ కింద అలాంటి పిల్లలందరికీ ఉచిత వైద్యం అందిస్తున్నామని తెలిపారు. తలసేమియా, సికెల్ సెల్ సోసైటీ ఆధ్వర్యంలో కమలా హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సదస్సుకు మంత్రి హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.
తెలంగాణలో కమలా సోసైటీ తలసేమియా రోగులకు మంచి సేవ అందిస్తోందని హరీశ్‌రావు ప్రశంసించారు. ఆదిలాబాద్, ఖమ్మం వంటి ప్రాంతాల్లో ఈ వ్యాధి ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోందన్నారు. కమలా సొసైటీకి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందన్నారు. రెడ్ క్రాస్ సోసేటీ, కమలాసోసైటీ వంటి సంస్థలతో మరో మారు ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి ఇంకా తలసేమియా అరికట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చిద్దామని హరీశ్‌రావు పేర్కొన్నారు. తలసేమియా వ్యాధి నివారణపై దృష్టి సారించాలన్నారు. తెలంగాణ తలసేమియా రహిత రాష్ట్రంగా, దేశంలో తలసేమియా కేసులు లేని తొలి రాష్ట్రంగా నిలిపేందుకు కృషి చేస్తాం. ఈ వ్యాధి నివారణకు మా వంతు కృషి చేస్తామని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# పెట్రోలుపై వ్యాట్ తగ్గించాలంటూ బిజెపి ఆందోళన

న్యూఢిల్లీ,ఏప్రిల్30: దేశంలో పెట్రో ధరలు పెరిగిపోతుండటంతో... వ్యాట్‌ను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసం ఎదుట బిజెపి ఢిల్లీ యూనిట్ భారీ నిరసనలు చేపట్టింది. ఈ ధరలపై ప్రధాని మోడీ ఈ వారం మొదట్లో స్పందిస్తూ.. కొన్ని రాష్ట్రాలు ఫ్యూయల్ టాక్స్‌లు తగ్గించలేదని పేర్కొంటూ.. ఇప్పుడు తగ్గించాలంటూ వ్యాఖ్యానించారు. ఇందులో తమిళనాడు, బెంగాల్, తెలంగాణ, మహారాష్ట్ర, కేరళ, జార్ఖండ్ వంటి రాష్ట్రాలు ఉన్నాయి. అయితే ఈ జాబితాలో ఢిల్లీ లేదు.
అయినప్పటికీ బిజెపి శ్రేణులు... అరవింద్ కేజ్రీవాల్ నివాసం ఎదుట.. వ్యాట్ టాక్స్ తగ్గించాలంటూ నినాదాలు చేస్తూ భారీ ఆందోళనలు చేపట్టారు. ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు వ్యాట్‌ను తగ్గించగల్గినప్పుడు.. ఢిల్లీ అలా ఎందుకు చేయదంటూ.. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఆదేశ్ గుప్తా అన్నారు.

# బొగ్గు రవాణా కోసం రైళ్ల రద్దు

## ఘనత వహించిన మోడీ సర్కార్ నిర్వాకం

## ఎద్దేవా చేసిన మాజీమంత్రి చిదంబరం



న్యూఢిల్లీ,ఏప్రిల్30: పలు రాష్ట్రాలు బొగ్గు కొరతను ఎదుర్కొంటున్న క్రమంలో ప్రయాణీకుల రైళ్ల రద్దు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది. విద్యుత్ ఉత్పత్తికి తీవ్ర విఘాతం కలగడంతో ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ నేత పీ చిదంబరం మోదీ సర్కార్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. సరిపడా బొగ్గు నిల్వలు..భారీ రైల్వే నెట్‌వర్క్..సామర్థ్యం మేర పనిచేయని థర్మల్ విద్యుత్ ప్లాంట్లు..అయినా విద్యుత్ కొరత వెంటాడుతోంది. దీనికి మోదీ ప్రభుత్వాన్ని మనం నిందించరాదని..దీనికి 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనే కారణమని కేంద్ర ప్రభుత్వ తీరును చిదంబరం ఎద్దేవా చేశారు. ప్రభుత్వం విద్యుత్ సంక్షోభానికి సరైన పరిష్కారం కనుగొన్నదని, ప్రయాణీకుల రైళ్లను రద్దు చేసి బొగ్గు తరలిస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రస్తుత విద్యుత్ సంక్షోభానికి బొగ్గు, రైల్వే, విద్యుత్ మంత్రిత్వ శాఖల చేతగానితనం ఏమీ లేదని ఈ శాఖలను గత కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్వహించిన మంత్రులే అసమర్థులని మోదీ సర్కార్‌పై చురకలు వేశారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో విద్యుత్ సంక్షోభం నెలకొనడంతో పవర్ ప్లాంట్‌లకు నిరంతరాయంగా బొగ్గు సరఫరాల కోసం 42 ప్రయాణీకుల రైళ్లను రైల్వేలు రద్దు చేశాయి. రైల్వేల నిర్ణయంతో బొగ్గు ఉత్పత్తి చేసే చత్తీస్‌ఘఢ్, ఒడిషా, మధ్యప్రదేశ్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల నుంచి ప్రయాణీకుల రాకపోకలకు అసౌకర్యం నెలకొంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లోని థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద బొగ్గు నిల్వలు అడుగంటడంతో తలెత్తిన సంక్షోభాన్ని పరిష్కరించేందుకు కేంద్రం నడుంబిగించింది. బొగ్గు రవాణాకు మార్గం సుగమం చేసేందుకు మే మూడో వారం దాకా 657 ప్రయాణికుల రైళ్లను రద్దు చేసింది. వేసవి రాకముందే భానుడి ప్రతాపం పెరగడంతో ఏప్రిల్‌లో విద్యుత్తు డిమాండ్ ఆల్‌టైమ్ గరిష్ఠస్థాయికి చేరింది. దేశవ్యాప్తంగా 623 మిలియన్ యూనిట్ల విద్యుత్తు కొరత ఏర్పడింది. బొగ్గు కొరత కారణంగా విద్యుదుత్పత్తి బాగా తగ్గిపోయింది. ఫలితంగా జమ్ముకశ్మీర్ నుంచి ఏపీ దాకా పలు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున కరెంటు కోతలు అమలవుతున్నాయి. రోజుకు 2 నుంచి 8 గంటల దాకా కూడా ఈ కోతలు ఉంటున్నాయి. ఈ కోతలతో పరిశ్రమలు ఎక్కువగా ప్రభావితమవుతున్నాయి. సాధారణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 21 రోజులకు సరిపడ బొగ్గు నిల్వలు ఉండాలి. కానీ, చాలా పవర్ ప్లాంట్ల వద్ద ఒక్కరోజుకు సరిపడ కూడా నిల్వలు లేవని ఢిల్లీ విద్యుత్ శాఖ మంత్రి సత్యేంద్ర జైన్ శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. నేపథ్యంలో.. కరెంటు సరఫరాలకు ఇబ్బంది కలగడకుండా రానున్న రెండు నెలలూ బొగ్గు రవాణాను పెంచడానికి రైల్వే శాఖ ప్రణాళికలు రచించింది. ఈ రైళ్ల రద్దు తాత్కాలికమేనని, పరిస్థితి చక్కబడగానే రైళ్లను ఎప్పటిలాగే నడిపిస్తామని ఇండియన్ రైల్వేస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌరవ్ కృష్ణ బన్సల్ తెలిపారు. దేశంలో బొగ్గుకు కొరత లేదని, రవాణాకు అవసరమైన రైల్వే రేక్‌ల కొరత, తీసుకున్న బొగ్గుకు పలు రాష్ట్రాలు సరిగ్గా చెల్లింపులు చేయకపోవడం ఈ సమస్యకు కారణమని కేంద్ర విద్యుత్తు శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మూడేళ్ల అవసరాలకు తగినట్టుగా విదేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచించింది. మోదీ సర్కారు వైఫల్యమే ఈ సంక్షోభానికి కారణమని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. కేంద్రం నిర్వాకం వల్ల 16 రాష్ట్రాలు రోజుకు 10 గంటల దాకా కరెంటు కోతలు విధించాల్సిన దుస్థితి దాపురించిందని నేతలు విమర్శించారు. కేంద్ర విద్యుత్తు, బొగ్గు, రైల్వే శాఖల మంత్రులు కలిసి కూర్చుని, మాట్లాడుకుని ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

న్యూఢిల్లీ,ఏప్రిల్30: ఒక్కసారిగా పడిపోయాయని సంతోషించేలోపే.. కరోనా కేసులు నెమ్మదిగా పెరుగుదల కనిపిస్తోంది. గత 24 గంటల్లో 3,668 కొత్త కేసులు నమోదు అయ్యాయి. 50 మంది కరోనాతో మృతి చెందారు. శనివారం ఉదయం కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. దేశ రాజధానిలో ఢిల్లీ కేసుల పెరుగుదల కొనసాగుతోంది. భారత్‌లో నమోదైన మొత్తం 3,668 కేసుల్లో.. 1, 607 కేసులు, రెండు మరణాలు ఢిల్లీలోనే నమోదు అయ్యాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా యాక్టివ్‌కేసుల సంఖ్య 18, 684గా ఉంది. దేశం మొత్తం మీద ఇప్పటిదాకా కరోనాతో మరణించిన వాళ్ల సంఖ్య 5,23,803గా నమోదు అయ్యింది. దేశంలో కరోనా టీకా పంపిణీ వేగంగా సాగుతోంది. శుక్రవారం 22,58,059 మందికి టీకాలు అందించారు. దీంతో ఇప్పటివరకు పంపిణీ చేసిన డోసుల సంఖ్య 1,88,89,90,935కు చేరింది. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు భారీగా తగ్గాయి. ఒక్కరోజు వ్యవధిలో 5,83,044 కొత్త కేసులు నమోదయ్యాయి. మహమ్మారి ధాటికి 2,323 మంది ప్రాణాలు కోల్పోయారు. దక్షిణ కొరియా, జర్మనీ, ఆస్ట్రేలియా, ఇటలీ, ఫ్రాన్స్ దేశాల్లో కొవిడ్ ఉద్ధృతి తీవ్రంగా ఉ ఒది. కరోనా టీకాల కాల వ్యవధిపై శనివారం కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ముందు జాగ్రత్తగా బూస్టర్ డోస్ తీసుకోవాలనుకునేవారు కచ్చితంగా 9 నెలల కాల వ్యవధి ఉండాలని కేంద్రం స్పష్టం చేసింది. కరోనా కట్టడి చర్యల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఆరంభంలో ప్రికాషన్ డోస్ పంపిణీని ప్రారంభించిన విషయం తెలిసిందే. మొదట రెండు డోసులు వ్యాక్సిన్ తీసుకున్న వారు 9 నెలలకు బూస్టర్ డోస్ తీసుకోవాలని కేంద్రం వెల్లడించింది. అయితే ఈ కాల



వ్యవధిని తగ్గించాలని గతంలో ప్రతిపాదనలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ప్రికాషన్ డోస్ కాలవ్యవధిని కేంద్రం తగ్గించనున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై తాజాగా కేంద్ర ప్రభుత్వ అధికారిక వర్గాలు స్పందించాయి. కాల వ్యవధిని తగ్గించలేదని, రెండో డోసు తీసుకున్న 9 నెలల తర్వాతే ముందు జాగ్రత్తగా బూస్టర్ డోసు వేయించుకోవాలని మరోసారి స్పష్టం చేశాయి. నవరి 10 నుంచి దేశంలో మూడో డోసు పంపిణీ ప్రారంభమైంది. తొలి దశలో.. ఆరోగ్య కార్యకర్తలకు, 60 ఏళ్ల వయసుదాటిన వారికి.. ఇతర అనారోగ్య సమస్యలతో భాపడుతున్న వృద్ధులకు ప్రికాషన్ డోసు అందించారు. అయితే ఏప్రిల్ 10 నుంచి 18 ఏళ్ల పైబడిన వారందరూ ప్రికాషన్ డోసు వేయించుకోవచ్చని కేంద్రం ప్రకటించింది. ప్రైవేటు కేంద్రాల ద్వారా ఈ డోసును పంపిణీ చేస్తున్నారు.



మే 7న జరిగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరిక్షా వాయిదా వేయాలని, ఎబివి జూనియర్ కళాశాల మీద చర్యలు తీసుకోవాలని జనగామ డి.ఇ.ఒ కి వినతి పత్రం అందించిన జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్

## నిరుద్యోగ భృతి ఇవ్వాలని తహసీల్దారుకు మెమోరాండం

**తరిగొప్పుల ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తరిగొప్పుల మండల బీజేవైఎం అధ్యక్షుడు జంగా వీరకుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులందరికీ వెంటనే రూ. 3016 నిరుద్యోగ భృతి ఇవ్వాలని



తరిగొప్పుల తహసీల్దారుగారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల బీజేపీ అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామ్ బ్రహ్మచారి, మండల సీనియర్ నాయకుడు అర్జుల అంజిరెడ్డి, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి ప్రతాప్, మండల ఉపాధ్యక్షులు కొన్నె రాజు, కర్రె పోచయ్య, బిసి మోర్చా మండల అధ్యక్షులు కావటి రాజు, సోషల్ మీడియా కన్వీనర్ కల్వకుంట్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్

### ఆధ్వర్యంలో ఎగ్జామ్ కిట్ పంపిణీ

**మొయినాబాద్, ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో మొయినాబాద్ మండల పరిధిలో ఉన్న బాకారం జాగీర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోపదో తరగతి చదువుతున్న 31 మంది విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ ను పంపిణీ చేసినట్టు ట్రస్ట్ కో ఆర్డినేటర్ మూడే రవి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆయన మాట్లాడుతూ.... పిల్లలు బాగా చదివి ఉన్నత శిఖరాలను



చేరాలని విద్యార్థులను సూచించారు. ఈ నెల 23వ తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నందున విద్యార్థులకు అవసరమయ్యే ఎగ్జామ్ కిట్ ను ట ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్, లాంగ్ స్కేల్, బాల్ పెన్, పెన్సిల్, షాప్నర్,ఎరేజర్ లను ఊ అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నరసింహారావు, ఉపాధ్యాయులు శివయ్య పాల్గొన్నారు.

## మున్సిపల్ సమావేశంలో మాట్లాడనిస్తలేరు - మాడవేని నరేష్

**కోరుట్ల టౌన్ ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** మున్సిపల్ సమావేశంలో ప్రతిపక్ష నేతగా తమను మాట్లాడనిస్తలేరని సమావేశంలో సమస్యలపై మాట్లాడే అవకాశం ఇవ్వాలని భాజపా కౌన్సిలర్ మాడవేని నరేష్ డిమాండ్ చేశారు. శనివారం జరిగిన మున్సిపల్ సమావేశంలో ప్రతిపక్ష నేతగా మాట్లాడే సమయంలో చైర్మెన్ మధ్యలో వెళ్లిపోయారని అసహనం వ్యక్తం చేశారు. కాగా సమావేశం జరుగుతుంటే అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు తనపై దాడికి యత్నించారని అన్నారు. మున్సిపల్ సమావేశంలో అధికార పార్టీ నాయకులు,కార్యకర్తలు రావడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయం అధికార పార్టీ కార్యాలయమా? అంటూ కౌన్సిలర్ నరేష్ ప్రశ్నించారు. మున్సిపల్ సమావేశంలో ప్రశ్నిస్తే దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మున్సిపల్ సమావేశంలో తమ వార్డ్ ప్రజల సమస్యలపై మాట్లాడే అవకాశం ఇవ్వాలని సమయం కేటాయించాలని కోరారు.



రూ. 60 లక్షలతో టీహబ్, రేడియాలజీ శాశ్వత భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ముఖ్య అతిథి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మెన్ పాగాల సంపత్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున లింగయ్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు, పట్టణ అధ్యక్షులు సురేష్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ వంగాల కల్యాణి, నాగరాజు , శ్రీనివాస్, అనిత, పట్టణ ప్రముఖులు డాక్టర్లు సిబ్బంది, టిఎస్ఎంఐడిసి డీఈఓ.

రచయిత వేల్పుల మహేష్ స్వగ్రామం తిరుమలగిరి దగ్గర తొండ 3డి మోడలింగ్ ఇంజినీర్ గా పని చేస్తున్న తను మొదటి శాలరీ తో కేజీబీవీ జనగామ పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థినులకు ఎగ్జామ్ పాడ్స్, పెన్నులు పంపిణి. పాల్గొన్న మహేష్, ఉపాధ్యాయునిలు కె. శ్రీలత, స్వప్న, శిరీష.




## కుల, మత భేదం లేకుండా మానవాళికి సేవ చేయాలి

**కరీంనగర్ ఏప్రిల్ 30 (ప్రజా మంటలు):** కుల, మత భేదం లేకుండా ప్రతి ముస్లిం సమాజ సేవ చేయాలని, ప్రతి ధర్మాన్ని గౌరవించాలని, పరమత




సహనం పాటించాలని జమియతుల్ హుఫ్ఫాజ్ జిల్లా అధ్యక్షుడు హాఫిజ్ మన?బత్ శాఖాన్ పిలుపునిచ్చారు. కరీంనగర్ పట్టణం నాకా చౌరస్తాలో జమియతుల్ హుఫ్ఫాజ్ కార్యాలయంలో నెలవారీ సమావేశం సదర్ ఖాజీ అధ్యక్షతన జరిగింది. రంజాన్ పండుగ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లోని మస్జిద్ లలో పని చేస్తున్న ఇమామ్ మత గురువుల కుటుంబ సభ్యులకు అరటి పండ్లు, బట్టలు, మస్జిద్ లలో జానిమాజ్లు, ముసల్లలు, ఈద్ ప్యాక్ పండుగ సామగ్రితో పాటు 500 రూపాయల నగదును పంపిణీ చేశారు. ఈసమావేశాన్ని ఉద్దేశించి దారుల్ ఖైర్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ అబ్దుల్ ఖుద్దూస్ మాట్లాడుతూ.... కష్టాల్లో ఉన్నవారికి, మానవాళికి సేవ చేయడం ఇస్లాం ధర్మం లోని ముఖ్యమైన బోధనలలో భాగమని, పేదలకు సహాయం చేయడం, నిస్సహాయులకు సహాయం చేయడం, ఆపదలో ఉన్నవారి కష్టాలను దూరం చేయడం, ఇదొక గొప్ప ఆరాధన అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంలోని అన్ని ధర్మలా వారితో సత్సం బంధాలు మెరుగయ్యేందుకు ప్రయత్నించాలన్నారు.

సమజాహితం కోసం పాటు పడలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మస్జిద్ లలో పని చేస్తున్న ఇమామ్ లు ఇస్లామీయ పద్ధతులు ఆచరణలో అమలులో ముందు ఉండాలని, ఉలేమాలు, ఇమామ్లు సమాజానికి అద్దం లాంటి వారన్నారు. తద్వారా సమాజానికి దిశానిర్దేశం చేయొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జమియతుల్ హుఫ్ఫాజ్ ఉపాధ్యక్షుడు హఫీజ్ జియఉల్లాహ్ ఖాన్, కార్యదర్శి వసిముద్దీన్, హాఫిజ్ సాధఖ్ అలీ, హాఫిజ్ రిజ్వాన్, ముఫ్తి షాదబ్ తఖీ, దారుల్ ఖైర్ సంస్థ సభ్యులు మహమ్మద్ వసియుద్దీన్, అహ్మద్ ఉమర్, అహ్మద్ బిన్ సులేమాన్, నజీబ్, అజీమ్ ఖాన్, అద్వకేట్ షబ్బీర్ పాల్గొన్నారు.

## అంగన్ వాడి టీచర్లకు బాల్య వివాహాలపై అవగాహన

**జనగామ ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** మహిళా, శిశు సంక్షేమ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో జనగాం లో సంజయ్‌నగర్, ఇంద్ర నగర్ అంగన్వాడి టీచర్స్



కి బాల్య వివాహాల నిషేధం చట్టంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం సూపర్వైజర్ పూర్ణిమ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి జయంతి మాట్లాడుతూ బాల్య కార్మికులు, బాల్య వివాహాలు, అరికట్టడానికి అంగన్వాడి టీచర్స్ అందరు కృషి చేయాలని, బాల్య వివాహాలు గ్రామంలో జరగకుండా చూడాలని తెలిపారు. ప్రతి అంగన్వాడీ టీచర్ వర్డ్స్ లో, గ్రామాల్లో తన సర్వే పరిదిలో స్కూల్ డ్రాప్ ఔట్, స్కూల్ కి రెగ్యులర్ గా రాకపోవడం, యొక్క పిల్లలను గుర్తించి వారి ఇంటికి వెళ్లి పిల్లలకు తల్లిదండ్రులకి బాల్య వివాహాల వల్ల జరిగే ఆరోగ్య సమస్యలు, చట్ట పరమైన వాటి పై అవగాహన కల్పించాలని అన్నారు. బాల్య వివాహాలు నిరోదించడం లో గ్రామంలో ఉన్న గ్రామ బాలల పరిరక్షణ కమిటీ లను ఎక్కువ బలోపేతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి ఎల్. రవికాంత్ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఎందుకు జరుగుతునాయి వాటిని ఎలా అరికట్ట వచ్చు అనే అంశం పై అవగాహన కల్పించారు. చిన్న వయసులో పిల్లకు వివాహం చేయడం వల్ల శారీరకంగా మానసికంగా ఎదుగరని అన్నారు. 18 సంవత్సరాలలోపు బాలబాలికల సమస్యల పరిష్కారం కొరకు చైల్డ్ హెల్ప్ లైన్ -1098 నిరంతరం రోజుకు 24 గంటలు పని చేస్తుందని తెలిపారు.

మీ గ్రామంలో అనాధ బాలలు, పారిపోయి వచ్చిన బాలలు, తప్పిపోయి వచ్చిన బాలలు, భిక్షాటన చేసే బాలలు, వీధి బాలలు, బాల్య వివాహాలకు గురి అవుతున్న బాలలు, బాల కార్మికులు, భౌతిక, లైంగిక, మానసిక హింసలకు గురి అవుతున్న బాలలు, అక్రమ రవా ణాకు గురి అవుతున్న బాలలు, రక్షణ, సంరక్షణ అవసరం అయిన బాలులను చుసిన అలాంటివి జరుగుతున్నాయి అని తెలిసిన వెంటనే ఈ చైల్డ్ హెల్ప్ లైన్ -1098 సేవలను వినియోగించు కోవచ్చునని సమాచారం అందించినవారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పూర్ణిమ, ఐసిపిఎస్ సోషల్ వర్కర్ ప్రణయ్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## నెమరగోముల గ్రామంలో ఉన్నత్ భారత్ అభియాన్ సర్వే



**బీ బీ నగర్ ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** ఉన్నత్ భారత్ అభియాన్ పథకంలో భాగంగా భవన్స్ వివేకానంద కాలేజీ, ఎన్.ఎస్.ఎస్ శాఖ అధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీబీ నగర్ మండలంలోని నెమరగోముల గ్రామాన్ని ఎన్నిక చేసుకుని ఇల్లు, ఇల్లు తిరిగి సామాజిక స్థితిగతులపై సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో 300 పై చిలుకు కుటుంబాల వివరాలు, వ్యక్తిగత విషయాలను అడిగి నమోదు చేసుకున్నారు. గ్రామ ప్రజల భౌగోళిక, ఆర్థిక, సామాజిక పరిస్థితులను ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ ప్రత్యక్షంగా అడిగి మరి తెలుసుకున్నారు. సర్వే అధ్యయనంలో గుర్తించిన పలు సమస్యలను గ్రామ సర్పంచ్ సుమలతతో మరియు సెక్రటరీ లతతో గ్రామ సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు.

ఈ సర్వేలో వాలంటీర్స్ ఉత్సాహ భరితమైన వాతావరణంలో కలసికట్టుగా నిర్వహించారు. గ్రామస్తులను అడిగిన వివరాలకు సానుకూలంగా స్పందించి సంపూర్ణంగా సహకరించారని అదే విధంగా ఉన్నత్ భారత్ అభియాన్ పథకంలో భాగంగా యధగర్పల్లి, పాటి ఘనపూర్, చీర్యాల్, నర్సాపూర్, నెమరగోముల గ్రామాల్లో సమగ్ర సర్వేలు విజయవంతంగా జరిగాయి అని, నెమరగోములతో ఈ యొక్క సర్వే చేయడం పూర్తి అయింది అని ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ పి. శ్రీనివాస తెలిపారు. పాల్గొన్న వాలంటీర్స్ అందరినీ వారు అభినందనలు తెలిపారు. ఈ సర్వే లో 40 మందికి పైగా వాలంటీర్లకు గ్రామ సర్పంచ్, సెక్రెటరీ గ్రామస్థుల తరపున అందరికీ ఆయన అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ పాలకవర్గ ఏకగ్రీవ తీర్మానం

**హుస్నాబాద్ ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కౌన్సిల్ హాలులో చైర్ పర్సన్ ఆకుల రజిత అధ్యక్షతన మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సాధారణ సమావేశములో రానున్న వర్షకాలంలో తెలం



గాణకు హరితహారంలో భాగంగా పట్టణములో నాటే మొక్కలకు అవసరమగు సామగ్రి కొనుగోలు చేయుటకు రూ.35.00 లక్షలు కేటాయించుకోవడం జరిగినది. అలాగే ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని కరీంనగర్ రోడ్డులో నర్సరీలోని మొక్కలు వాడిపోకుండా గ్రీన్ షెడ్ ఏర్పాటు చేయుట కొరకు రూ. 5.00 లక్షలు కేటాయించుకోవడం జరిగిందని పట్టణములోని మిషన్ భగీరథ మంచి నీటి సరఫరా పైప్ లైను లేని ప్రాంతాలలో పైప్ లైన్ మరియు గెట్ వాల్వ్ లకు రూ.11.00 లక్షలు 15వ ఫైనాన్స్ గ్రాంట్స్ ద్వారా కేటాయించడం జరిగినది. అలాగే రంజాన్ పండుగను పురస్కరించుకొని పట్టణములోని ఖబరాస్తాన్ ఈద్గా వద్ద తగు ఏర్పాట్లకు చేయుటకు తీర్మానం చేయడం జరిగినది. అదే విధంగా పట్టణంలో అనధికార లేఔట్లు హద్దు రాళ్ళను తొలిగించుటకు పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేస్తూ పరిపాలన పరమైన ఆమెదము తెలిపారు. మరియు మొదలగు మొత్తం (23) అంశాలకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానించారు. ఇట్టి కౌన్సిల్ మీటింగ్ లో చైర్ పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్ పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్స్, కో- ఆప్షన్ మెంబెర్స్, కమీషనర్ మరియు కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## బన్సీలాల్ పేటలో రంజాన్ ఇఫ్తార్ విందు

### దావత్-ఈ-ఇఫ్తార్‌కు వందలాది మంది రాక

**సికింద్రాబాద్, ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం తరపున బన్సీలాల్ పేట మజీద్-ఈ-కుబా ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ముస్లిం సోదరులకు దావత్-ఈ-ఇఫ్తార్ పేర రంజాన్ ఇఫ్తార్ విందు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి ఈసందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ, వారికి ఇఫ్తార్ విందును వడ్డించారు. ఈసందర్భంగా మజీద్ సదార్ జీలాని, మజీద్ కమిటీ మెంబర్ ఇమ్రాన్ లు మాట్లాడుతూ.... టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక రంజాన్ పండుగ సందర్భంగా ప్రజలకు గిఫ్టులను అందచేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మహ్మద్ అబ్బాస్ మాట్లాడుతూ.... మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ నాయకత్వంలో మైనార్టీలంతా టీఆర్ఎస్‌కు ఎప్పటికీ అండగా ఉంటారని అన్నారు. పేద ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చిన 24 గంటల పాటు అందుబాటులో ఉండే మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇఫ్తార్ కార్యక్రమంలో దాదాపు 600 కు పైగా ముస్లిం సోదరులు హాజరయ్యారు.

కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు మహ్మద్ అబ్బాస్, షేక్ ముక్రం, షేక్ అయూబ్, షేక్ చాంద్, లక్ష్మీపతి, సాయి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు హంగామా

**గొల్లపల్లి ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. శనివారం గొల్లపల్లి మండలం లో వెంకటేశ్వర గార్డెన్స్ లో క్రీడా, సాంస్కృతిక, వీడ్కోలు సమావేశం జరిగినది. ఈ సందర్భంగా కళాశాలతో తమ అనుభవాలను నెమరు వేసుకున్నారు. విద్యార్థులు ఉన్నత ఆశయసాధనకు అనునిత్యం కష్టపడాలని కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శివశంకర్ రెడ్డి, రఘుపతి, కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



మే 6 న వరంగల్ లో ఆర్ట్స్ కాలేజీలో జరిగే రాహుల్ గాంధీ రైతు సంఘర్షణ సభ కోసం హెలిపాడ్ గ్రౌండ్ ల్యాండింగ్, వాహనాల పార్కింగ్ స్థలానికి సంబంధించిన మ్యాప్ పరిశీలన చేసిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఎం.పి. మాణిక్యం ఠాగూర్, టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ కృష్ణన్, బోసు రాజు



కొడిమ్యాల మండలంలోని డబ్బుతిమ్మయ్య పల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రంను పాక్స్ ద్వారా కాకుండ ఐకేపీ ద్వారా ఏర్పాటు చేస్తానని స్పష్టమైన హామీ ఇవ్వడం తో హర్షం వ్యక్తం చేసిన డబ్బుతిమ్మయ్యపల్లి మహిళలు, రైతులు, గ్రామస్తులు.

## అమావాస్య అన్నప్రసాద వితరణ

**జనగామ ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** వాసవీ కన్యకాపరమేశ్వరి సేవా సంస్థ జనగామ ఆధ్వర్యంలో శనివారం అమావాస్య సందర్భంగా స్థానిక నెహ్రూపార్క్ వాస్తు గణపతి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు బిజ్జాల




నవీన్ కుమార్ గుప్తా, వాసవీమాత సేవకులు తడకమళ్ల నరసింహారావు, రామిని శివుడు, శెర్విరాల ఉపేందర్, అన్నప్రసాద దాత కాసం సుకుమార్, గట్టు శ్రీనివాస్, తాడూరి సంతోష్,లగిశెట్టి విజయ్, నల్లమధు, గొడిశాల శివరామకృష్ణ, మోదీ సాయినాథ్, దారం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



మేడే కార్మిక దినోత్సవ సందర్భంగా కుమ్మరి వృత్తిదారులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మరి వృత్తి దారులను కార్మికులుగా గుర్తించాలని, వారికి ఇఎస్ఐ కార్డు వర్తింపజేయాలని, నిరుపేద కుటుంబాలకు ప్రమాదవశాత్తు మరణిస్తే ఐదు లక్షలు ఇన్సూరెన్స్ కేటాయించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసిన తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగుతల యాదగిరి

జగిత్యాల పట్టణ పురోహితులు రుద్రంగి విశ్వనాథ శర్మ (30-04-2022 శనివారం) హైదరాబాద్‌లో సాయంత్రం 4: 00 గంటలకు మృతి చెందినారని తెలుపుటకు విచారించుచున్నామని కుటుంబ సభ్యులు మరియు అఖిల బ్రాహ్మణ సేవా సంఘము, జగిత్యాల వారు తెలిపారు.



## గడ్డి మందు తాగి యువకుడు మృతి

**మల్లాపూర్ ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** మండలంలోని కుస్థాపూర్ గ్రామానికి చెందిన ధ్యగా వంశీ (20) అనే యువకుడు గడ్డి మందు తాగి మృతి చెందాడు.



మృతుడి తండ్రి ధ్యగా గంగమల్లు తెలిపిన వివరాల ప్రకారం వంశీ కొద్ది రోజులుగా మతిస్థిమితం సరిగా లేక బాధపడుతున్నట్లు పలుమార్లు తన పరిస్థితి గురించి కుటుంబీకులతో మాట్లాడుతూ బాధపడేవాడు. ఎర్దండి గ్రామంలో ఉన్న బంధువుల ఇంటిలో వివాహం ఉండగా వివాహానికి ఇంట్లో వాళ్ళు వెళ్లడాన్ని గమనించిన తమ కుమారుడు సాయంకాలం ఇంటిలోనే గడ్డి మందు తాగి ఆసుపత్రి లో చికిత్స పొందుతూ ఉదయం మృతి చెందాడని తమ కుమారుడి మరణం పట్ల ఎవరిపై అనుమానం లేదని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం అయినది. ఎస్సై నవీన్ తెలిపారు.

## సివిల్ రైట్స్ డే

గొల్లపెల్లి ఏప్రిల్ 30 (ప్రజామంటలు): పౌరహక్కుల అవగాహన సదస్సు గొల్లపెల్లి మండల మండలంలోని ఆత్మకూరు గ్రామం లో సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మానాల తిరుపతి,



వార్డు సభ్యులు ఆర్ ఐ రాజేందర్ రావు, రెవెన్యూ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ గణేష్, కానిస్టేబుల్ వేణు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్ఈ వేణుమాధవ్

**జగిత్యాల ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** మే 1 నుండి మే 7 వరకు జరిగే విద్యుత్ వారోత్సవాలను జగిత్యాల జిల్లాలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయమని ఎస్.ఈ. వేణుమాధవ్ అన్నారు. విద్యుత్ వారోత్సవాల్లో భాగంగా విద్యుత్



పొదుపు, రక్షణ చర్యలకు సంబంధించిన టీఎస్ ఎన్ పిడిసిఎల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టర్ ను జగిత్యాల విద్యుత్ భవన్ లో శనివారం ఎస్ ఈ వేణుమాధవ్ శనివారం విద్యుత్ భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యుత్ అధికారులు లేనిది విద్యుత్ మరమ్మతులు చేయరాదని అదేవిధంగా పంటల చుట్టూ విద్యుత్ వైర్లను అమర్చకుండా ఉండాలన్నారు. విద్యుత్ పొదుపు కోసం ఎల్ఈడి బల్బులు వాడి విద్యుత్ ను ఆదా చేయాలని ప్రజలకు సూచించారు. విద్యుత్ మోటార్లు కాపాడుకునేందుకు రైతులు కేపసిటర్లను బిగించుకోవాలని రైతులను కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో ఎస్ఏఓ శ్రీనివాస్, ఏవో లక్పతి, ఏడీఈ లు రాజా బ్రహ్మ చారి, నగేష్ కుమార్ ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

### మురికి కాలువలపై
## స్లాబుల తొలగింపు

**జగిత్యాల ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని వాణిజ్య సముదాయాల ముందు మురికి కాలువలను ఎంక్రోచ్ చేసి నిర్మించిన స్లాబుల ను రాబోవు వర్ష కాలము నీరు నిలవకుండా మురికి కాలువలు శుభ్రం



చేయుటకు వీలుగా టౌన్ ప్లానింగ్ మరియు శానిటేషన్ అధికారులచే తొలగించారు. ఇందులో టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ శ్యామ్ సుందర్, శానిటరీ ఇన్స్పెక్టర్ బాలా యెళ్ళం మరియు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో పోలీసు కళా బృందం వారిచే కళా ప్రదర్శన. ఎస్ఐ దత్తాత్రి ఆధ్వర్యంలో మల్లన్నపేట గ్రామంలో డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్, గంజాయ్ మాదక ద్రవ్యాలు వాటిపై అవగాహన సదస్సు నిర్వహించారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

**గొల్లపల్లి ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలోనీ కాంగ్రెస్ పార్టీ మరియు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి గ్రామ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలు



కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి అని నిరసన తెలిపి రైతుల పక్షాన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేస్తానని హామీ ఇచ్చిన, గొల్లపల్లి మార్కెట్ యార్డులో ఐ కె పి సెంటర్లలో వడ్లు విక్రయాలకు ఉంచి ఇప్పటికి దాదాపు ఇరవై రోజులు గడుస్తున్నా, ఇంకా ఏలాంటి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం విడ్డూరం అని అన్నారు, వాతావరణంలో మార్పుల వల్ల వర్షం ఎప్పుడూ కురుస్తుందో భయంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. కాబట్టి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవ తీసుకుని తక్షణమే వడ్లు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యాలి అని గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నారు అని అన్నారు, అదేవిధంగా వరి వేస్తే ఉరే అని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలతో వరి వెయ్యని రైతులకు 15000 రూపాయలు నష్ట పరిహారం అందించి వారిని ఆదుకోని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరుచుకొని రైతుల పట్ల చిత్త శుద్ధితో పని చేసి రైతులను ఆదుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట రైతులు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**జనగామ ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** జనగామ పట్టణ కేంద్రంలో రంజాన్ మాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉపవాసాలు ఉండే ముస్లిం సోదరులకు శనివారం మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇఫ్తార్ విందును



ఏర్పాటు చేశారు. ముస్లిం సోదర సోదరీమణుల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారులకు స్వయంగా పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ....ముస్లింలకు ముందస్తుగా రంజాన్శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులకు ఇబ్బందులు లేకుండా ఇఫ్తార్ విందు కు సంబంధించిన వంట కార్యక్రమాలన్నింటినీ ఒకే చోట చేయించి, సాయంత్రం మసీదుల నందు ప్రార్థనల అనంతరం నిర్వహించే ఇఫ్తార్ విందుకు వంటకాలను సరఫరా చేశారు. ఈ పండుగను ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తనకు ముస్లింలంటే ప్రత్యేక అభిమానమని, ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ ఎండి అన్వర్ జమాల్ షరీఫ్, మహ్మద్ గౌస్,అర్షద్ రహమాన్, అజారుద్దీన్,మాజీ కౌన్సిలర్ ఆకుల వేణుగోపాల్, అడ్వకేట్ ఆలేటి సిద్దిరాములు, గంగం నరసింహారెడ్డి, జిల్లెల్ల సిద్దారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, అబ్దుల్ రెహమాన్, అబ్దుల్లా, ఖాదర్ షరీఫ్, ముజ్జు, యాకుబ్, గంధమల్ల కమలాకర్, అజయ్, ప్రజ్ఞపురం శ్రీధర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకే ప్రతిష్టాత్మకం మాతా శిశు ఆరోగ్య కేంద్రం

### మే 4న ప్రారంభోత్సవం

**జగిత్యాల ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** మే 4న మాతా శిశు కేంద్రం ప్రారంభోత్సవం మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు పర్యటన సందర్భంగా మాతా శిశు కేంద్రన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కలెక్టర్ జి రవి. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో 17 కోట్లతో నిర్మిచిన మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కేంద్రము జిల్లాకే తలమానికమని, నిరుపేదలకు, రోగులకు అధునాతన వైద్యం మరింత సులభంగా పొందేందుకు ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే అన్నారు. తల్లి పిల్లల సంక్షేమం కోసం 17 కోట్లతో నిర్మిస్తున్న మాతా శిశు సంరక్షణ కేంద్రం పనులు పుర్తయ్యాయని కేంద్రం అందుబాటులోకి వస్తే జిల్లా ప్రధాన ఆస్పత్రికి రోగుల తాకిడి తగ్గి వైద్య సేవలు మరింత సులభతరం అవ్వటమే కాక, ఈ కేంద్రం ద్వారా తల్లి పిల్లలకు అత్యాధునిక వైద్యం అందుతుందన్నారు. అప్పుడే పుట్టిన పిల్లల కోసం ఇంక్యుబేటర్లు, ఫొటోథెరపీ ఆపరేషన్ థియేటర్లు సిద్ధమయ్యాయని అన్నారు. జిల్లా కు మరియు ప్రజలకు శుభ దినం



అని ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లత, ఆర్డీవో మాధురి, జిల్లావైద్యాధికారి శ్రీదర్, మెడికల్ కాలేజీ సుపెరిండెంట్ రాములు , ఆర్ అండ్ బి ఈఈ, డీఈ, పి.ఆర్ డీఈ, అధికారులు, స్థానిక కౌన్సిలర్ లు జంబర్తీ రాజ్ కుమార్, ఓద్ది శ్రీలత రామ్మోహన్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు భోగ ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం





మండలము గోదూర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నందు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్ మాహేశ్వర్ మాట్లాడుతూ.... సమాజంలో ఎస్సీ/ ఎస్టీ లపై జరిగే సాంఘిక దురాచారాలు, అసమానతలు, అంటరానితనం, అస్పృశ్యత వంటి అంశాలపై మాట్లాడుతూ.... అందరూ సమానమే అని కుల విబేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు. అలాగే ఈ పౌర హక్కుల దినోత్సవం ఎందుకు నిర్వహి స్తారు? నిర్వహించడానికి గల ముఖ్య ఉద్దేశ్యం ఏమిటని కార్యక్రమ ప్రాముఖ్యతను చాలా వివరంగా గ్రామస్థులకు వివరించారు,అలాగే అందరూ చదువుకోవాలని సూచించారు. ఎస్.ఐ. ఉమాసాగర్ మాట్లాడుతూ..... గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని కులవివక్ష లాంటి ఎలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు వచ్చిన మా దృష్టికి తీస్కరావలని తెలిపారు. ఎంపీపీ జాజాల భీమేశ్వరి, సర్పంచ్ సోమ ప్రభాకర్ మాట్లాడుతూ.... గోదూర్ గ్రామంలో అందరూ కుల విబేధాలు లేకుండా కలిసిమెలిసి ఉంటారని తెలిపారు. అడ్వకేట్ వెంకటస్వామి మాట్లాడుతూ....పౌరహక్కుల దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. తహశీల్దార్ మాహేశ్వర్, ఎస్.ఐ. ఉమాసాగర్, ఎంపీపీ జజాల భీమేశ్వరి, సర్పంచ్ సోమ ప్రభాకర్, ఆర్ఐ భూమేశ్, పంచాయతీ కార్యదర్శి రాజన్న, విఆర్ఓ సలాం, జజాల జగన్ రావు, అడ్వకేట్ వెంకటస్వామి, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్త్ సిబ్బంది, అంబేద్కర్ సంఘం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### 'పలుగుపట్టి' ఉపాధిహామీ కూలీ అవతారమెత్తిన
## సర్పంచ్ తాటిపర్తి శోభారాణి

**జగిత్యాల పెగడపల్లి ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** నిత్యం ప్రజా సమస్యలతో బిజీగా ఉండే మహిళా సర్పంచ్ తాటిపర్తి శోభారాణి ఉపాధి కూలీల కష్టాలను స్వయంగా చూడడమే కాకుండా తాను వారితో కలిసి పనులు చేసిన సంఘటన శనివారం బతికేపల్లిలో చోటు చేసుకొంది. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి కూలిలతో పాటు తాను పలుగుపట్టి ఉపాధి హామీ కూలి అవతారమెత్తి



అందరిచే శబాష్ అనిపించుకున్నారు. వేసవికాలంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం పనులు ముమ్మరంగా సాగు తుండగా కూలీలతో పాటు తాను కూడా ఉపాధిపనిలో భాగస్వామ్యురాలై పనులు చేసిన మహిళా సర్పంచు శోభారాణిని గ్రామస్తులు అభినందించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి శనివారం గ్రామంలో ఉపాధిహామీ పథకంలో అటవీ ప్రాంతంలో కంధకం పనులు జరుగుతుండగా పనులను పరిశీలించడానికి వెళ్లి కూలీల కష్టాన్ని చూసి తాను కుడా మట్టి పనులు చేశారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నప్పటికీ ఉపాధి హామీ కూలీలతో ముచ్చటస్తూ సర్పంచ్ శోభారాణి గడ్డపార పట్టి కందకం పనుల్లో నిమగ్నమయ్యారు. దాంతో కూలీలు సర్పంచ్ ను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీలకు బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో సర్పంచ్ పనులు పరిశీలనకు వెళ్లి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

## జగిత్యాల-కరీంనగర్-వరంగల్ రోడ్‌ను జాతీయ రహదారిగా మార్చింది మాజీ ఎంపీ పొన్నం ప్రభాకరే

**కరీంనగర్ ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** కరీంనగర్ నుండి నిత్యం ప్రజలు వివిధ పనుల నిమిత్తం ప్రయాణించే జగిత్యాల వరంగల్ నగరాలకు రోడ్ మార్గం బాగుండాలని,



భద్రతతో కూడిన రోడ్ మార్గం ఉండి తక్కువ సమయంలో చేరుకునేలా విశాలమైన రోడ్ ఉండాలనే ఉద్దేశ్యంతో 2014 లో కరీంనగర్ ఎంపీ గా ఉన్న పొన్నం ప్రభాకర్ శ్రమించి కేంద్ర ప్రభుత్వం ద్వారా జగిత్యాల-కరీంనగర్-వరంగల్ రహదారికి జాతీయ రహదారి హెూదా (ఎన్‌హెచ్ -563 ఫోర్ లేన్స్) మార్చ్ 2014 లో తీసుకురావడం జరిగింది అని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ గుర్తు చేశారు. సాధారణ ఎన్నికల్లో ఆయన ఓడిపోవడం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రావడంతో ఆయన ప్రయత్నానికి అడ్డుకట్ట పడింది అని అన్నారు. అయినప్పటికి నిత్యం కేంద్ర రవాణా శాఖ మంత్రికి ఉత్తరాలద్వారా ఈ అంశాన్ని గుర్తు చేస్తూనే ఉన్నా, తరువాత వచ్చిన కరీంనగర్ ఎంపీ లు వినోద్, బండి సంజయ్ లు ఆ ప్రాజెక్ట్ ని ముందుకు తీసుకెళ్లలేకపోవడం కరీంనగర్, జగిత్యాల, హుజురాబాద్ వరంగల్, మానకొండూర్ చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు చేసుకున్న దురదృష్టం అని వాపోయారు. ఇప్పటికైనా తెరాస బీజేపీ ప్రజాప్రతినిధులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రోడ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు.

## లయన్స్ క్లబ్ ఇబ్రహీంపట్నం నూతన కార్యవర్గం

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** మండలంలోని అన్ని గ్రామాల్లో గత రెండేళ్లుగా విస్తృత లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అలాగే ఈ లయనిస్టిక్ ఇయర్ 2022-



2023 కు గాను నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడుగా ఏలేటి శ్రీనివాస్ రెడ్డి (చిన్నరెడ్డి), ప్రధాన కార్యదర్శి అలిశెట్టి మోహన్, ట్రెజరరి సొల్లు ముత్యం రెడ్డి, పి.ఆర్.ఓ. అంకతి భరత్, ఉపాధ్యక్షుడు1 గూడ ఎలిసే శాంత భూషణ్, ఉపాధ్యక్షుడు 2 జింక శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు 3 నోముల రంజిత్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ1 ఆరె రమేష్, జాయింట్ సెక్రటరీ 2, అనంత్ రెడ్డి, మెంబర్ షిప్ చెర్ పర్సన్ ఆమెటి కృష్ణ, ఎల్.సి.ఐ.ఎఫ్. కో ఆర్డినేటర్ చేగొండ శ్రీనివాస్, సర్వీస్ చెర్ పర్సన్ నంపెల్లి రమేష్, అడ్మినిస్ట్రేటర్ బెజ్జరపు సతీష్, లయన్ మ్యాగజైన్ కో ఆర్డినేటర్ రంజిత్ చారి ఎన్నుకోబడ్డారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీకి అధ్యక్షుడు నేమూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జె.డి. సుమన్ ట్రెజరీ ఆమెటి కృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.



తరిగొప్పుల మండల కేంద్రంలో మసీద్‌లో రంజాన్ పండుగ సందర్భంగా బహుమతుల అందజేత

### కోరుట్ల ఎమ్మెల్యేపై
## బిజెపి నేతల పిర్యాదు

**కోరుట్ల టౌన్ ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** కేంద్ర హెూంమంత్రి అమిత్‌ షా పట్ల ట్విట్టర్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కోరుట్ల



ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పై బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. శనివారం బీజేపీ, బీజేవైఎం శాఖల ఆధ్వర్యంలో పలువురు నాయకులు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్ హెచ్ ఓక్కు లిఖిత పూర్వ కంగా ఫిర్యాదు పత్రం అందించి, కేసు నమోదు చేయాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షుడు చిరుమళ్ళ ధనంజయ్ మాట్లాడుతూ.... ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి అమిత్ షా, మోడీ లను తిట్టడమే టీఆరెఎస్ ఎమ్మెల్యేలు పనిగా పెట్టుకున్నారని అన్నారు. కేంద్ర హెూంమంత్రి అమీత్ షా పై ట్విట్టర్ వేదికగా చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు చిరుమల్ల ధనంజయ్, ఉపాధ్యక్షులు బింగి వెంకటేష్, బిజేవైఎమ్ జిల్లా కార్యదర్శి సాడిగె మహేష్, పట్టణ అధ్యక్షుడు ఠాకుర్ ప్రవీణ్ సింగ్, ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్, ఉపాధ్యక్షుడు గోనెల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



టిఆర్ఎస్ నాయకులు, ప్రముఖ డా. బోగ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చం అందించి స్వీట్ తినిపించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.



## ఉచిత కరాటే శిబిరం ప్రారంభం

**జనగామ ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలో బతుకమ్మ కుంటలో జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కరాటే శిక్షణ కార్యక్రమాన్ని జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా జపాన్ కరాటే అసోసియేషన్ తెలంగాణ చీఫ్ రాపోలు సుదర్శన్ పాల్గొని మాట్లాడుతూ.... జనగామ విద్యార్థులకు ఈ కరాటే శిక్షణ శిబిరం ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా బాలికలు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొని శారీరక, మానసిక ఎదుగుదలకు ఉపయోగపడే విధంగా సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. 2 వార్డు కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, 8వ వార్డు కౌన్సిలర్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సురేష్ రెడ్డి, బీసీ గురుకుల ప్రిన్సిపాల్ అనిత, రిటైర్డ్ కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, బిజెపి సీనియర్ నాయకులు సత్యం, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంతెన మణి, నిర్వాహకులు కొయ్యడ రవి, జనగామ ప్రజా గాయకుడు జి. వై. కృష్ణ, జేఏసీ నాయకులు కొంద్ర ప్రవీణ్, జేఏసీ నాయకులు మంగళంపల్లి రాజు, టిజివిపి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్, సల్ల మహేష్, బి. నరసింహులు, మంచి కట్ల రాజు, మల్యాల రాజు, రాజశేఖర్ రెడ్డి, అపర్ణ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తూ... 14 గ్రామాలలో ఇళ్లకు వెళ్లి కళ్యాణలక్ష్మి చెక్కులు

### - పంపిణీ చేసిన ఎమ్మెల్యే రసమయి

**మానకొండూర్ ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం గన్నేరువరం మండలంలో వేకువ జామునే రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ మరియు మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ విస్తృతంగా పర్యటించారు. సూర్యుడు సైతం ఉదయించకముందే గ్రామాలకు చేరుకొని ప్రజలతో మమేకమయ్యారు. ఉదయం: 5.30 గంటల నుండి 11.30 గంటల వరకు 14





గ్రామాలను విస్తృతంగా సందర్శించి 44 మంది లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి రూ. 44 లక్షల 5 వేల కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసి, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్, చీమల కుంటపల్లి, పీచుపల్లి, జంగపల్లి, గోపాల్ పూర్, హన్మజపల్లి, మైలారం, సాంబయ్యపల్లి, ఖాసింపేట, పారువెళ్ళ, యాస్వడ, గన్నేరువరం మండల కేంద్రంలో మరియు చొక్కారావుపల్లి, చాకలి వానిపల్లి గ్రామాలలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేసుకుంటూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు మరియు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజానాయకుడు అయినటువంటి ఎమ్మెల్యే రసమయికి ఘనస్వాగతం పలికారు.

## విద్యార్థులు ఇష్టపడి చదవాలి

### - చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**కొడిమ్యాల ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు



మొదటి సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ హాజరై మాట్లాడుతూ.... విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి. తెలంగాణ రాష్ట్రంలో అనేక గురుకులాలను ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కే దక్కుతుందన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ సంజీవ్, అధ్యాపక బృందం హిందూజా, జయశీల, ప్రభాకర్, బాలకృష్ణారెడ్డి, భాస్కర్, బాలాజీ, జైపాల్ రెడ్డి, తదితరులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పునుగోటి ప్రశాంతి, సర్పంచ్ల ఫోరం మండలాధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, సింగిల్విండో చైర్మన్ లు మేనేని రాజనర్సింగరావు, పోలు రాజేందర్, వైస్ ఎంపిపి పల్లి ప్రసాద్, ఎంపిటిసి సామల లక్ష్మణ్, తెరాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొత్తూరు స్వామి, నాయకులు రొద్ద శరత్, గడ్డం లక్ష్మారెడ్డి, ప్రభుదాస్, నాగరాజు గౌడ్, గంగల మల్లేష్ యాదవ్, నేరెళ్ల మహేష్, పద్మాకర్ రెడ్డి, గుండు రాజ్ కుమార్, చీకట్ల మహేష్, బల్కం మల్లేషం, అజయ్ రెడ్డి, కోలాపురం రమేష్, మొగిలి రాకేష్, దీకొండ చంద్రశేఖర్, సుంకె నరేష్, అక్బర్, తిరుపతి రెడ్డి, మొర్రి అశోక్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నేత హత్యదారుణం

### ఎమ్మెల్యేపై దాడిని కండించిన హోంమంత్రి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని వెల్లడి

**విశాఖపట్నం,ఏప్రిల్30:** ద్వారకాతిరుమలలో వైసీపీ నేత గంజి ప్రసాద్ దారుణ హత్య కలకలం రేపింది. ఘటన తెలుసుకుని అక్కడికి వెళ్లిన ఎమ్మెల్యే తలారి వెంకట్రావుపై దాడికి పాల్పడ్డారు గ్రామస్తులు. ఎమ్మెల్యే తలారికి గాయాలయ్యాయి. అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ద్వారకా తిరుమల మండలం జి.కొత్తపల్లిలో ఎమ్మెల్యే తలారి వెంకట్రావుపై జరిగిన దాడిపై ఆమె స్పందిస్తూ.. ఎమ్మెల్యేపై జరిగిన ఘటనపై వివరాలు తెలుసుకున్నానని హోంమంత్రి వనిత అన్నారు. ఇప్పటికే తాను జిల్లా ఎస్పీతో మాట్లాడానని.. దాడి ఎందుకు జరిగిందన్న దానిపై పోలీసులు విచారణ జరుపుతున్నారన్నారు. బాధితులను పరామర్శించేందుకు వెళ్లినప్పుడు ఎమ్మెల్యేపై దాడి జరిగిందన్నారు. ఎండాడలో 'దిశ' పోలీస్ స్టేషన్‌ను హోం మంత్రి తానేటి వనిత శనివారం సందర్శించారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. మహిళల రక్షణ కోసమే దిశ యాప్, దిశ చట్టాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని హోంమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి 24 లక్షల మందికి పైగా దిశ యాప్ ను డౌన్‌లోడ్ చేసుకున్నారన్నారు. చదువుకొనే ప్రతి విద్యార్థిని దిశా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మహిళలపై దాడులను సీఎం జగన్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరన్నారు. ఇటీవల మహిళలపై దాడులు చేయడం టీడీపీ నేతలకు అలవాటుగా మారిందన్నారు. వారే దాడులు చేసి వారే తిరిగి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. విశాఖ నగరంలో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన టీడీపీ నేత పై కేసు నమోదు చేశామన్నారు.. హత్యకు గురైన గంజి ప్రసాద్ గతంలో టీడీపీ తరపున సొసైటీ డైరెక్టర్‌గా పని చేశారు.. గతంలో హోం మంత్రి వనితకి ప్రధాన అనుచరుడుగా మృతుడు గంజి ప్రసాద్ ఉన్నారు. గోపాలపురం ఎమ్మెల్యే పై దాడి పై హోమ్ మినిస్టర్ వనిత స్పందించారు. వైసిపీ నేత గంజి ప్రసాద్ ను దారుణంగా చంపారు.. ఈ ఘటన చాలా బాధాకరం. పరామర్శించడానికి గోపాలపురం ఎమ్మెల్యే వెళ్లారు . ఆయన పై అధికార పార్టీ కార్యకర్తలే దాడికి పాల్పడ్డారు. చనిపోయింది మా పార్టీ వ్యక్తే, దాడికి పాల్పడింది మా కార్యకర్తలే. జరిగిన సంఘటనపై ఎస్పీతో మాట్లాడాను. జరిగిన సంఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. దాడికి కారణం ఏమిటి అనేదానిపై పోలీసులు విచారణ జరుపుతారు. పేద వారి దగ్గర నుండి ప్రజాప్రతినిధులు వరకు అందరికి పూర్తి భద్రత కల్పిస్తున్నాం అని హోంమంత్రి వనిత అన్నారు. ఏలూరు సంఘటన దురదృష్టకరం అని మంత్రి జోగి రమేష్ అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పార్టీ చర్యలు తీసుకుంటుంది. హత్యకు కారకులెవరైనా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తప్పవు. కొన్ని నియోజకవర్గాల్లో చిన్న చిన్న విభేధాలు ఉన్నాయి. కలిసి ఉంటేనే కలదు సుఖం అని ముఖ్యమంత్రి చెప్పారు. అన్ని సర్దుకుంటాయి. పార్టీలో నాయకులందరం కలిసి పని చేస్తామని అన్నారు.

# కాళేశ్వరంతో నీటిగోస తీరుతోంది

### చెరువులు, కుంటల్లో ఎండాకాలంలోనూ నీరు

**జగిత్యాల,ఏప్రిల్30:** తెలంగాణ అంటేనే ఒక గొప్ప చరిత్ర.. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యాక రాష్ట్రానికి మరో చరిత్ర సృష్టించబోతున్నదని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. మన సత్తా ఏమిటో కెసిఆర్ రుజువు చేశారని అన్నారు. రాష్ట్రంలో ఒక అద్భుతం కాళేశ్వరంతో సాక్షాత్కరిం చిందని, ఎండాకాలంలోనూ చెరువుల్లో నీటిని నింపిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. రాష్ట్ర ప్రజలను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలన్న కేసీఆర్ ఆకాంక్షకు ప్రతిరూపంగా ప్రాజెక్టు నిర్మాణం సాగుతోందని అన్నారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుతోనే 70 ఏళ్లు దరిద్రం వదలబోతోందని అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఉత్తర తెలంగాణలో 37 లక్షల ఎకరాలకు సాగునీరు నిరంతరం అందుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కడుతుంటే కాంగ్రెస్ వాళ్లు అప్పులు చేసి కట్టడం కూడా గొప్పేనా అంటూ హేళన చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు నీటిని చూసి కళ్లు కుడుతున్నాయని అన్నారు. భవిష్యత్ తరాలు సీఎం కేసీఆర్‌ను అపర భగీరథుడిగా చెప్పుకుంటాయని అన్నారు. అన్నారం, మేడిగడ్డ, కన్నెపల్లి, సుందిళ్ల ఈ మారుమూల గ్రామాలు నిన్నటి వరకు బాహ్య ప్రపంచానికి తెలియదని, ఈరోజు ఆ పల్లెల గురించి ప్రపంచం చెప్పుకుంటుందంటే ఆ గొప్పతనమంతా కేసీఆర్‌దే అన్నారు. 70 ఏళ్లుగా ఈ ప్రాంతాల మీదుగా గోదావరి జలాలు వృథాగా వెళ్లి సముద్ర గర్భంలో కలుస్తుంటే చూసుకుంటూ కూర్చున్న కాంగ్రెసోళ్లు ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు కడితే.. విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా మత్స్యకారులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతారని, ఇప్పుడు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి ప్రాంతాలు ఎలా ఉన్నాయో అంతకంటే ఎక్కువ రెట్టింపు కాళేశ్వరంతో రూపురేఖలు మారుతాయన్నారు. ప్రాజెక్టులు పూర్తయ్యాక ఎక్కడికక్కడ మత్స్యకారులు చేపలు పట్టుకొని విక్రయించుకునేందుకు ఫిష్ మార్కెట్‌లను ఏర్పాటు



చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే మత్స్యకారులకు ప్రభుత్వం సబ్సిడీ కింద మోటార్ బైక్‌లను కూడా అందజేస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని కుల వృత్తులకూ ఆర్థిక వనరులను సమకూర్చాలన్నదే కేసీఆర్ లక్ష్యమన్నారు. అందులో భాగంగానే రూ. 5 వేల కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారన్నారు. ఎండాకాలంలో గొర్రెలు వాతావరణాన్ని తట్టుకునేలా ఈ దాణా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిస్తోందని అన్నారు.

# కాళేశ్వరంతో మారిన దశ

### సస్యశ్యామలం కానున్న జనగామ ప్రాంతం

**జనగామ,ఏప్రిల్30:** దేవాదుల కంటే పదింతల పెద్దదైన కాళేశ్వరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడంతో దశ మారిందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్, టీడీపీ అడ్డుకునేందుకు రైతులను రెచ్చగొట్టి హైకోర్టులో, గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేయించాయని ఆయన ఎద్దేవా చేశారు.

దుర్భిక్ష ప్రాంతమైన జనగామను సస్యశ్యామలం చేసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు తరలిస్తామని ఆ మేరకు పనులు చేయి స్తున్నారని తెలిపారు. గోదావరిపై మేడిగడ్డ వద్ద నిర్మిస్తున్నప్రాజెక్టు పూర్తయితే 200 టీఎంసీల నీటిని సాగు, తాగునీటికి అందించొచ్చని ఆయన స్పష్టం చేశారు. గోదావరి నదిపై మేడిగడ్డ వద్ద నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయి 200 టీఎంసీల నీటిని వినియోగంలోకి రావడంతో ఉత్తర తెలంగాణలో భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఏడాదిలో రెండు పంటలకు ఢోకా ఉండదని అన్నారు.

దేవాదుల కంటే పదింతల పెద్ద ప్రాజెక్టు అయిన కాళేశ్వరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడం అద్భుతమని అన్నారు. టీడీపీ, కాంగ్రెస్ హయాంలో దేవాదులను 16ఏళ్లు నిర్మిస్తే టీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 16నెలల్లో ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ముందుకు పోతుంటే ప్రతిపక్షాలు అడ్డుకునేందుకు రైతులను రెచ్చగొట్టి హైకోర్టులో, గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేశాయని అన్నారు. రాబోయే మరో 20 ఏళ్లు టీఆర్ఎస్ ప్రభుత్వమే రాష్ట్రంలో అధికారంలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని, ఉద్యమ నేత కేసీఆర్ సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలువబోతోందని అన్నారు. రైతును రాజు చేయడమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ఎకరాకు రూ.5 వేలు అందించేందుకు నిర్ణయించారని తెలిపారు.

# పారిశుధ్ధ్య కార్మికుల సమస్యలు తీర్చాలి

**గుంటూరు,ఏప్రిల్30:** గ్రామ పంచాయతీల్లో అనేక ఏళ్ల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల్ని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. గ్రామాల్లో రోడ్లు శుభ్రం చేయటం, మలినాలు తొలగించటం, మంచినీటి సరఫరా, వీధి దీపాల రిపేర్లు తదితర విభాల్లో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న వర్కర్లను ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని యూనియన్ జిల్లా కార్యదర్శి జి.పుల్లారావు అన్నారు. ఏనాటికైనా తమ ఉద్యోగాలు రెగ్యులరైజ్ అవుతాయని ఆశగా ఉన్న వారికి ప్రతి ఏటా నిరాశే ఎదురవుతుందన్నారు. మేడే రోజు ఘనంగా ఉపన్యాసాలు ఇస్తున్న నాయకులు కార్మికులను మాత్రంపట్టించు చుకోవడం లేదన్నారు. పాలకపార్టీలు ఎన్నికల్లో రెగ్యులరైజ్ చేస్తామని వాగ్దానం చేసి ఎన్నికల తర్వాత హామీలు గాలికొది లేస్తున్నారని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నాయని, కరెంటు బిల్లులు పెరుగుతున్నాయని, కానీ వర్కర్ల వేతనాలు మాత్రం పెరగట్లేదన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ పంచాయతీ కార్మికులకు అభద్రత లేకుండా చర్యలు తీసుకోవాలనిజిల్లాల కలెక్టర్లు, డిపిఓలకు ఆదేశాలు ఇచ్చినా ఇప్పటి వరకూ ఆవి ఆచరణ రూపం దాల్చలేదన్నారు. జిల్లాలో బకాయి వేతనాలు ఒకే సారి ఇవ్వట్లేదన్నారు. కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనియోడల పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు.

## ఎండలదృష్ట్యా బయటకు రాకండి

### ప్రజలకు వైద్యుల సూచన

**ఆదిలాబాద్,ఏప్రిల్30:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఎండలు మండిపోతున్నాయి. వారం రోజుల నుంచి పగటి ఉష్ణోగ్రతల స్థాయి పెరిగింది. దీంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భానుడి ప్రభావంతో బయటకు రావడానికే జంకుతున్నారు. ఎండ వేడిమి తట్టుకోలేక ప్రజలు ఇళ్ల నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదు. వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటిని, ఓఆర్ఎస్ ద్రావకాన్ని, మజ్జిగను అధిక మోతాదులో తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వేడి ఎక్కువగా ఉంటోంది. ఎండలతో పాటు వడగాల్పుల ప్రభావం అధికంగా ఉండటంతో ఉదయం 11 గంటల తర్వాత ప్రధాన రహదారిపై ప్రజలు తిరగలేని పరిస్థితి ఉంది. భానుడి ప్రతాపానికి రహదారులపై జన సంచారం లేక నిర్మానుష్యంగా మారింది. చిన్న చిన్న పనిచేసే కార్మికులు వేడికి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతల పానీయాలను సేవిస్తున్నారు. ఇళ్లల్లో శీతల యంత్రాలు, కూలర్ల వినియోగం విపరీతంగా పెరిగింది.

## చేపల అమ్మకాలతో మత్స్యకారుల ఆనందం

**ములుగు,ఏప్రిల్30:** ఎన్నో ఏళ్ల తరవాత తమకు వృత్తిపరంగా లాభం వచ్చిందని గణపురం మండల ప్రాంతంలోని మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు. చెరువుల్లో నీరు నిండడం వల్లనే ఇది సాధ్యమయ్యిందన్నారు. అలాగే తమకు ప్రోత్సాహం ఇచ్చిన ప్రబుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గణపురం కేంద్రంలోని గణపసముద్రం సరస్సులో చేపలు పట్టే కార్యక్రమం పండుగలా మారింది. సరస్సుల్లో పెద్ద ఎత్తున చేపలు చెరువులో పెరిగాయి. గణపురం, బుద్దారం, గాంధీనగర్, మైలారం, నారాయగిరిపల్లి, దుం పిల్లపల్లి గ్రామాలకు చెందిన మత్స్యకారులు చేపలను అమ్ముకుని ఉపాధి పొందుతున్నారు. చేపలు పడతారని ప్రచారం కావడంతో పెద్ద సంఖ్యలో జనం చేపలు కొనేందుకు ఎగబడ్డారు. సరస్సు ప్రాంగణంలో టెంట్ వేసి చేపలను విక్రయించారు. గత వంద సంవత్సరాలుగా ఎప్పుడూ సరస్సు ఎండిపోకపోవడంతో ఎన్నో రకాల దేశవాలి చేపలు ఉండటం వల్ల ఇక్కడి చేపలను కొనుగోలు చేసేందుకు వివిధ ప్రాంతాల ప్రజలు ఆసక్తి చూపిస్తారు.



## నిరుద్యోగ భృతి అమలు చేయాలని యువ మోర్చా ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం

**నర్మెట్ట ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** బిజెపి బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేవైఎం నర్మెట్ట మండల శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ బృతి హామీని ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసి నిరుద్యోగ యువతకు 3016/ల చొప్పున మరియు ఇంత వరకు ఇవ్వాల్సిన మొత్తం 1,24,600/ రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఇంచార్జ్ డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నర్మెట మండల అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి రాజు, బీజేవైఎం మండల కార్యదర్శి కిషోర్, మాజీ మండల అధ్యక్షులు పాతూరి కర్ణాకర్ రెడ్డి, బిజెపి మండల ఉపాధ్యక్షులు చిర్ర తిరుపతిరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నరేష్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు జంగిటి నాగేశ్వర్, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి, సోషల్ మీడియా మండల కన్వీనర్ తోకల శేఖర్, బూత్ అధ్యక్షులు ఇట్టబోయిన రాజు, బిజెపి సీనియర్ నాయకులు పండుగ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్యాన్ని శాసించిన 'మహాకవి శ్రీశ్రీ'

**జనగామ ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** 20వ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి శ్రీశ్రీ అని శ్రీశ్రీ కళా వేదిక జనగామ జిల్లా అధ్యక్షుడు లగిశెట్టి ప్రభాకర్ అన్నారు. శనివారం



జనగామలో శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నిర్వహణ సారథ్యంలో కార్యదర్శి కొట్టే శ్రీలత అధ్యక్షతన జరిగిన శ్రీశ్రీ జయంతి కార్యక్రమంలో ప్రభాకర్ మాట్లాడుతూ శ్రీరంగం శ్రీనివాసరావు శ్రీశ్రీగా ప్రసిద్ధుడయ్యాడని అన్నారు. విప్లవ కవిగా సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించినవాడిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా, సినిమా పాటల రచయితగా ఆయన ప్రసిద్ధుడని అన్నారు. కవితాత్మకంగా వర్ణించి, ఇంత అద్భుత సృష్టి చేసిన శ్రీశ్రీ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కవులు జరసం అధ్యక్షుడు పొట్టబత్తిని భాస్కర్, జి.వై.గిరి పౌండేషన్, చైర్మన్ జి.కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదిక ఫౌండర్ పెట్లోజు సోమేశ్వరాచారి, అభినందన సోషల్ సర్వీసు సొసైటీ అధ్యక్షుడు అయిలా సోమనర్సింహచారి, టీపా అధ్యక్ష, కార్యదర్శులు తొల పునూరి రామచంద్రం, చిలుమోజు సాయికిరణ్, వప్పుల వసంత, బుదారపు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## గిట్టుబాటు ధరల కోసమే కొనుగోలు కేంద్రాలు

### అధికారులు సమస్యలు రాకుండా చూడాలి

**జనగామ,ఏప్రిల్30:** ఎన్నో కష్టాలు పడి పంట పండించిన రైతుకు గిట్టుబాటు, మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతుబంధు సమితి కన్వీనర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. మార్కెట్‌కు సరుకు తెచ్చే రైతుకు ఏలాంటి కష్టం కలుగకుండా చూడాలని, కొనుగోళ్లలో జాప్యం లేకుండా, హమాలీల సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు.

రైతు నుంచి సరుకులు కొనుగోలు చేసిన 24గంటల్లో బస్తాలను తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు అమలు చేసే విషయంలో హమాలీలు నిరసనకు దిగితే సమీప ప్రాంతాల్లో ఐకేపీ కేంద్రాల్లో పనిచేసే హమాలీలను రప్పించాలని ఆదేశించారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంటలకు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్ యార్డుకు వచ్చే ఏ ఒక్క రైతుకూ నష్టం వాటిల్లకుండా మద్ధతు ధర లభించేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. తద్వారా రైతులకు ప్రభుత్వ మద్దతు, గిట్టుబాటు అందు తుందన్నారు.తేమ సాకుతో కొనుగోలు నిరాకరించవద్దని అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా కమిషన్ ఏజెంట్లు, ట్రేడర్లు రైతులకు తప్పనిసరి తక్‌పట్టీలు ఇచ్చే విధంగా చూడాలని, ప్రతీ కొనుగోలు నిబంధనల ప్రకారం జరగకుంటే కమిషన్ ఏజెంట్లకు నోటీసులు ఇవ్వాలని అన్నారు. హమాలీల విషయంలోనూ పూర్తిగా నిబంధనలను పాటించాలన్నారు.

## వ్యక్తిగత మరుగుదొడ్లు తప్పనిసరి

### వందశాతం పథకం అమలు కావాలి

**జయశంకర్ భూపాలపల్లి,ఏప్రిల్30:** ప్రతి గ్రామంలోప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండి తీరాలని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సూచించారు. ఈ విషయాలపై చివరి ప్రయత్నంగా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్డి అవసరం గురించి ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా చెప్పి నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు గ్రామాల్లో జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణంతోపాటు పూర్తిస్థాయిలో పన్నుల వసూలు జరిగిన గ్రామాలను ప్రోత్సహించాలని అన్నారు. జిల్లాలో 100శాతం మరుగుదొడ్ల నిర్మాణం జరిగేలా ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఇకపోతే ఎండల తీవ్రత,కరోనాను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు.

గత కొన్ని రోజులుగా ఎండల తీవ్రత అధికంగా ఉందని., అలాగే మరిన్ని రోజులు ఇదే విధంగా ఎండల తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నం దున ఇళ్లకే పరిమితం కావాలన్నారు. గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఏదైనా అత్యవసర పని ఉంటే తప్ప మధ్యాహ్నం సమయాల్లో బయటకు వెళ్ళరాదని, ఒక వేళ వెళ్లినా కూడా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువులు, పక్షులు కూడా తాగు నీటికి ఇబ్బంది పడకుండా ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఆలోచించి తమ ఇంటి పరిసరాల్లో వాటి కోసం ప్రత్యేకంగా నీటి తొట్టిలను ఏర్పాటు చేయాలని ప్రజలను కోరారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com